WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, సెప్టెంబర్ 12, 2024 | సంపుటి - 20 | సంచిక 361 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated in TS and AP from Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## గాల్లో దీపంలా తెలంగాణ విద్యావ్యవస్థ

ఎక్స్‌లో పోస్ట్ చేసిన మాజీమంత్రి కెటిఆర్



02

## ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదు

హిమాచల్‌లో గంజాయి సాగు నిర్ణయం

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

## 17న తెలంగాణ విమోచన దినోత్సవం

ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహణ

ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్ :**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది. నిజాం రాజు కబంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి 1948 సెప్టెంబర్ 17వ తేదీన విమోచనం కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించేవారు.

02

# నేరస్థులకు పోలీసులంటే వణుకు పుట్టాలి

## ఈ ఏడాదిలోగా 35వేల ఉద్యోగాల భర్తీ

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు.. అవినీతి భరతం పట్టాల్సిందే

పటిష్టంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

- మూసీ ఆక్రమణలు సమూలంగా తొలగిస్తాం
- పేదలకు మరోచోట డబుల్ ఇళ్లు ఇస్తాం
- చెరువుల ఆక్రమణదారులను జైలుకు పంపిస్తాం
- హైడ్రాపై విమర్శలను సహించేది లేదు
- ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌లో సిఎం ఉద్ఘాటన

ప్రభుత్వ ఉద్యోగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది పూర్తి అయ్యేలోపు మరో 35 వేల ఉద్యోగాలు ఇవ్వాలని ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు నెలల్లోనే 30వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు.



**హైదరాబాద్,సెప్టెంబర్11(నినాదం):**

తెలంగాణ అకాడమిలో బుధవారం ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్ఐలకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. ఈ సన్నివేశం మీతో పాటు నాకు కూడా మధుర జ్ఞాపకం అని అన్నారు. హైడ్రా పనితీరు భవిష్యత్ కార్యచరణపై ముఖ్యమంత్రి సంచలన కామెంట్స్ చేశారు. 2లో..



జీహెచ్ఎంసీ పరిధిలో

## 262 అక్రమ నిర్మాణాలు నేలమట్టం

- 23 ప్రాంతాల్లో కూల్చివేతలతో 111.72 ఎకరాల భూమి స్వాధీనం
- ప్రభుత్వానికి నివేదించిన హైడ్రా

**హైదరాబాద్, నినాదం:**

అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను, చెరువులను పరిరక్షించేందుకు రంగంలోకి దిగిన హైడ్రా.. ఆక్రమణదారుల నుంచి ఇప్పటి వరకు వంద ఎకరాలకుపైగా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడిరచింది. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 23 ప్రాంతాల్లో 262 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. హైడ్రా గత రెండు నెలలుగా చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. నిబంధన లకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను ఎక్కడా ఉపేక్షించకుండా నేలమట్టం చేస్తోంది. 2లో..

## ఇంతటి అధ్వాన పాలన ఎప్పుడూ చూడలేదు

అక్రమ కేసులతో ఒక దళిత నేతను అరెస్ట్ చేశారు

జైలులో నందిగం సురేశ్‌ను పరామర్శించిన జగన్

**గుంటూరు, నినాదం:**

02

ఎపిలో ఇంత దుర్మార్గ పాలన ఎన్నడూ లేదని.. చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. అక్రమ కేసులో అరెస్టై గుంటూరు జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను వైఎస్ జగన్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు.

## వరద బాధితులందరినీ ఆదుకుంటాం

- 17లోగా అందరికీ పరిహారం అందచేస్తాం
- ఒక్కో కుటుంబానికి పదివేల పరిహారం అందిస్తాం
- పంట నష్టం కింద హెక్టార్‌కు 25వేల అందచేస్తాం
- వరద ప్రాంతాల్లో పర్యటించిన సిఎం చంద్రబాబు

02





## కెసిఆర్ అవినీతిపై కాంగ్రెస్ మౌనం


బిజెపి అధికారంలో ఉంటే అంకుశం దింపేది

కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

**రంగారెడ్డి,సెప్టెంబర్11 (నినాదం):**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటోందని సిఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేయడం సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యం కావడం లేదన్నారు. కేసీఆర్ ఢల్లీి వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని వచ్చారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ అంతు చూసేటోళ్లమని అన్నారు. అంకుశం సినిమాలో రాంరెడ్డికి పట్టిన గతే కేసీఆర్ కుటుంబానికి పట్టేదన్నారు.

02



# అందరూ గురివిందగింజలే..!

- పార్టీలు మారారని తిట్టుకోవడమెందుకో..
- జనం అమాయకులు అనుకుంటున్న లీడర్లు
- రసవత్తర రాజకీయానికి తెరలేపుతున్న పార్టీలు

"జనం అమాయకులు.. మనం ఏది చెబితే దానికి తల ఊపుతారు.. ఎన్నికల్లో ఎవరు ఎక్కువ డబ్బులు పంచితే వాళ్ళకే ఓట్లేస్తారు... అని రాజకీయ నాయకులు అనుకుంటూ రాజకీయాలు చేస్తున్నారు. అందుకే నీతి నిజాయితీలు లేకుండా పార్టీలు మారుతున్నారు. పక్క పార్టీల లీడర్లపై విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే నేతల పరస్పర ఆరోపణలను గమనిస్తున్న ప్రజలు మాత్రం అంతా గురివింద గింజలే అనుకుంటున్నారు."

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం):**

అభివృద్ధి పేరు చెప్పి అవసరాల కోసం పార్టీలు మారడం ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. అంతటితో ఆగకుండా గురివింద గింజ తమ నలుపు ఎరుగనట్లు నాయకులు తమ లోపాలు మరిచి ఇతర పార్టీలపైన, నాయకుల పైన విమర్శలు చేస్తూ ప్రజలను ఆకట్టుకోవడానికి పాట్లు పడుతున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల నడుమ విమర్శలు, ప్రతి విమర్శలు సోషల్ మీడియా గ్రూపుల్లో హోరెత్తుతున్నాయి.

02

## వరదలతో రాష్ట్రంలో అపార నష్టం

ప్రభుత్వం అప్రమత్తతో నష్ట నివారణ

- వేగంగా తీసుకున్న చర్యలతో తగ్గిన ప్రాణనష్టం
- కేంద్రబృందానికి వివరించిన సిఎస్ శాంతికుమారి
- సచివాలయంలో ఫొటో ప్రదర్శన తిలకించిన కేంద్రబృందం

**హైదరాబాద్,సెప్టెంబర్11(నినాదం):**

ఇటీవలి వరదలకు తెలంగాణలోని పలు ప్రభావిత ప్రాంతాలలో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి నివేదించారు. కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపింది. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, 2లో..





## యాదాద్రి పవర్ ప్లాంట్ పనులపై మంత్రుల సమీక్ష

అర్హులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి..

# మార్చికల్లా 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

భూ నిర్వాసితులకు తక్షణ పరిహారం | ప్లాంట్ వరకు నాలుగులేన్ల రహదారి నిర్మాణం

యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని మనం గౌరవించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మహోన్నత ఆశయం కోసం వారు భూమిని త్యాగం చేశారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యేలా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

**నల్లగొండ,సెప్టెంబర్11(నినాదం):**

దామరచర్లలోని యాదాద్రి పవర్‌ప్లాంట్ ఆయల్ సింకరైజేషన్ పరిశీలించిన అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. 2025 మార్చికల్లా యాదాద్రిలో 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడమే టార్గెట్‌గా పెట్టుకోవాలన్నారు. కూలీలను పెద్ద ఎత్తున తీసుకోవాలని సూచించారు. పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా ఇతర అవసరాలకు నాలుగు లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు. దామచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ పనులపై జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో డిప్యూటీ సీఎం, మంత్రులు బుధవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. తరువాయి2లో..

కాంగ్రెస్ పాలనలో ఢిల్లీ

## యాత్రలు తప్పవు

మరోమారు ఢిల్లీకి వెళుతున్న సిఎం రేవంత్

మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్‌లో ఊహాగానాలు

కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఢిల్లీకి పర్యటనలు తప్పవు.. ప్రతి చిన్న విషయానికి పదేపదే యాత్రలు చేయాల్సిందే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరవాత ఇప్పటికే పలుమార్లు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు ఢిల్లీయాత్రలు చేశారు. పదినెలల్లో పలుమార్లు తిరిగిన తరవాత పిసిసి చీఫ్ పదవిని ఖరారు చేసింది.

04

గచ్చిబౌలిలో

## రేవ్ పార్టీ భగ్నం

- 18మంది యువతీయువకుల అరెస్ట్

**హైదరాబాద్:**

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గెస్ట్‌హౌస్‌లో రేవ్ పార్టీని మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు భగ్నం చేశారు. 18 మంది యువతీయువకులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ప్రభుత్వ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, సినీరంగానికి చెందిన వారు ఉన్నారు. నిందితుల నుంచి గంజాయి ప్యాకెట్లు, ఇ'సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు.

## జీహెచ్ఎంసీ పరిధిలో

# 262 అక్రమ నిర్మాణాలు నేలమట్టం

రామ్‌నగర్ మణెమ్మ గల్లీలో 3, గగన్ పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్‌పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు హైడ్రా వెల్లడిరచింది. అత్యధికంగా అమీన్‌పూర్‌లో 51 ఎకరాలు, మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. హైడ్రాకు ఐపీఎస్ అధికారి రంగనాథ్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. దీనికి ప్రత్యేక పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ డీజీపీ కార్యాలయం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులు ఆక్రమణల కూల్చివేత కోసం పనిచేయనున్నారు. దీంతో హైడ్రా చర్యలు వేగవంతం కానున్నాయి.

## మార్చికల్లా 4వేల మెగావాట్ల ఉత్పత్తి

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూ మీటింగ్ నల్గొండ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు పవర్ ప్లాంట్ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు. వచ్చే మార్చి లోపు పవర్ ప్లాంట్ నుంచి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు మంత్రులు ఆదేశించారు. మహోన్నత ఆశయం కోసం భూమిని త్యాగం చేసి.. ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని గౌరవించాలని.. భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యే లోగా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. కూలీలను పెంచి, పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా, ఇతర అవసరాలకు 4 లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మంత్రులు చెప్పారు.

## కెసిఆర్ అవినీతిపై కాంగ్రెస్ మౌనం

కేసీఆరే దశమ గ్రహం... నవగ్రహాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వరదలతో జనం అల్లాడుతుంటే కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రజలు కేసీఆర్‌కు 'నో ఎంట్రీ బోర్డు' పెట్టేశారని... ఇగ రీ ఎంట్రీ కలే అంటూ విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకే హైడ్రా పేరుతో 'హైడ్రామా' లాడుతున్నరని మండిపడ్డారు. దేశ ప్రజలారా... కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగండని అంటూ పిలుపునిచ్చారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేసిన డివిజన్ కార్యకర్తలను తాను సన్మానిస్తానని... ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ బీజేపీదే అంటూ ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి పోటీ చేయడం తథ్యమన్నారు. లౌకికవాదులారా.... జైనూర్ ఘటనపై నోరెందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. హిందూ పండుగలపై ఆంక్షలు పెడుతుంటే ఎందుకు స్పందించరని అడిగారు. జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించని వాళ్లు తన దృష్టిలో భారతీయులే కాదన్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా కేంద్రమంత్రి విరుచుకుపడ్డారు. రాహుల్.... క్విట్ ఇండియా అంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాలకు వెళ్లి భారత ఎన్నికల వ్యవస్థను విమర్శిస్తావా? అంటూ మండిపడ్డారు. రిజర్వేషన్లపై నోటికొచ్చినట్లు మాట్లాడతావా అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంతటి అధ్వాన పాలన ఎప్పుడూ చూడలేదు

అక్రమ కేసులతో ఒక దళిత నేతను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చంద్రబాబు నిర్లక్ష్యంతో విజయవాడ అతలాకుతలం అయ్యింది. బాబు తప్పిదాలను డైవర్ట్ చేసేందుకే అక్రమ కేసులు అన్నారు. నాలుగేళ్ల క్రితం నాటి కేసును తెరపైకి తెచ్చారు. సిట్టింగ్ సీఎంను టీడీపీ నేత దారుణంగా దూషించాడు. సీఎంగా నన్ను దూషించినా బాబులా కక్ష సాధింపునకు దిగలేదు. 41 ఏ కింద నోటీసులు ఇచ్చి కోర్టులో ప్రవేశపెట్టాం' అని వైఎస్ జగన్ గుర్తు చేశారు. నాడు జరిగిన ఘటనలో నందిగం సురేష్ ఉన్నాడా?. సీసీ ఫుటేజ్‌లో ఎక్కడైనా నందిగం సురేష్ కనబడ్డాడా?. చంద్రబాబు తప్పుడు సాంప్రదాయానికి నాంది పలుకుతున్నావ్. మీ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు. ఇదే తప్పుడు సాంప్రదాయం ఒక సునామీ అవుతుంది. మీ నాయకులకు ఇదే గతి పడుతుంది.. ఇదే జైల్లో ఉంటారు. రెడ్‌బుక్ పెట్టుకోవడం ఏదో ఘనకార్యం కాదు. పాలన గాలికొదిలేసి రెడ్‌బుక్‌పైనే బాబు దృష్టి పెట్టాడు. ప్రజా సమస్యలపై దృష్టి లేదు.' అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. తుపాను వస్తుందని ముందే చెప్పినా బాబు పట్టించుకోలేదు. తన ఇంటిని రక్షించుకునేందుకు విజయవాడను ముంచారు. బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడను ముంచేశారు. చంద్రబాబు తప్పుడు పనికి 60 మందికిపైగా చనిపోయారు. 60 మందిని పొట్టను పెట్టుకున్న బాబుపై కేసు ఎందుకు పెట్టరు?. చంద్రబాబు బోట్ల రాజకీయం చేస్తున్నారు. బోట్లకు ఎవరి హయాంలో పర్మిషన్ వచ్చింది?. చంద్రబాబు గెలవగానే ఇదే బోట్లపై విజయోత్సవాలు చేశారు. బాబు, లోకేష్‌తో కలిసి బోటు ఓనర్ ఉషాద్రి ఫొటోలు దిగాడు. టీడీపీ హయాంలోనే ఈ బోట్లకు అనుమతి ఇచ్చారు. ఈ బోట్లన్నీ టీడీపీ నేతలకు చెందినవే. వాస్తవాలు వక్రీకరించి రాజకీయం చేస్తున్నారు. ప్రజలకు తోడుగా నిలవకుండా నేరాన్ని మాపై నెడుతున్నారు' అని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ హామీలు.. ఇప్పుడు మోసమని తేలాయి. రాష్ట్రంలో పాలన ఉందా?. సచివాలయ వ్యవస్థను నీర్వీర్యం చేశారు. ఇంటింటికి సేవలను నిలిపేశారు. ఈ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి సాయం లేదు. అమ్మఒడి పథకాన్ని గాలికొదిలేశారు. బడుల్లో తిండి తినలేక విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు. ఆసుపత్రుల్లో మందులు, నర్సుల కొరత ఉంది. మెడికల్ కాలేజీలను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

వరద బాధితులందరినీ ఆదుకుంటాం

కాకినాడ,సెప్టెంబర్11(ఆర్ఎన్ఎ): వరదల వల్ల దెబ్బతిన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని, ఈ నెల 17వ తేదీలోపు బాధితులకు పరిహారం అందిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రతి కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం చేస్తామని, బట్టలు కూడా ఇస్తామని ప్రకటించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో హెక్టార్‌కు రూ.25 వేలు నష్ట పరిహారం ఇస్తామన్నారు. నష్టపోయిన వారికి ప్రభుత్వం కొత్త ఇల్లు కట్టి ఇస్తుందన్నారు. కాకినాడ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం సచివాలయం దగ్గర గ్రామస్థులతో సీఎం మాట్లాడారు. ఏలేరు వరద ముంపు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏలేరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలు చేస్తున్నారని.. వరద బాధితులను ఎంత వరకు ఆదుకోగలమో అంతవరకు ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. ఏలేరుకి 47 వేలు క్యూసెక్కుల నీళ్లు ఒక్క సారిగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ ఇబ్బందులు వచ్చాయని, ఇచ్చిన డబ్బులు ఖర్చు పెట్టలేదని సీఎం మండిపడ్డారు. ఏలేరు కాలువ ఆధునికీకరణ బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆయన హామీ ఇచ్చారు. 65 వేలు హెక్టార్లలో పంట నష్టం జరిగిందని ముఖ్యమంత్రి వెల్లడిరచారు. పనికిమాలిన వ్యక్తి రాష్ట్రంలో ప్రతి పక్షంలో ఉన్నాడని ఆయన విమర్శించారు. శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు రెండు సీట్లు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ప్రకాశం బ్యారేజ్‌ను కూల్చడానికి ప్రయత్నం చేశాడని, రెండున్నర లక్షల కుటుంబాలకు అన్యాయము చేశారంటూ ఆరోపించారు. ఇబ్బందులు ఉంటే చెప్పాలని కరెక్ట్ చేసుకుంటామని ప్రజలకు సూచించారు. త్వరలో ఒక యాప్ వస్తుంది.. మీ ఇబ్బందులు ఉంటే మాకు చెప్పండి అంటూ తెలిపారు.

## 17న తెలంగాణ విమోచన దినోత్సవం

ఒక్కో ప్రభుత్వ హయాంలో ఒక్కో పేరుతో నిర్వహించేవారు. విలీనం అని ఒకరు, విమోచనం ఇంకొకరు.. విద్రోహ దినం అని రకరకాల పేర్లతో పిలిచే వారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమైక్యత దినోత్సవంగా నిర్వహించింది. ప్రజా పాలన దినోత్సవంగా 17వ తేదీన నిర్వహిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆ రోజున మంత్రులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల్లో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే నేతల పేర్లను విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థల ఆఫీసులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేయాలి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ రాష్ట్రంలో 1945లో రైతుల తిరుగుబాటు ప్రక్రియ మొదలైంది. వెట్టి చాకిరీ, భగీలా, లెవీ విధానం, జాగీర్దార్లపై తిరుగుబాటు ప్రారంభమైంది. 1947లో భారత దేశానికి స్వాతంత్య్రం వచ్చింది. తెలంగాణ మాత్రం నిజాం పాలనలో మగ్గుతోంది. బ్రిటిష్ ఇండియాలో ఉన్న భూభాగాన్ని మాత్రమే బ్రిటిష్ వారు అప్పగించారు. సంస్థానాలు దేశంలో కలవాలా లేదా అనే నిర్ణయాన్ని వాటికే వదిలేశారు. దాంతో నిజాం రాజు భారతదేశంలో కలిసేందుకు అంగీకరించలేదు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు తొకముడిచారు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన నిజాం రాజు కబంధ హస్తాల తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించేవారు.

## నేరస్థులకు పోలీసులంటే

# వణుకు పుట్టాలి




**మొదటిపేజీ తరువాయి**

ఆక్రమణదారులను అవసరమైతే జైలుకు పంపించేందుకు కూడా వెనుకాడబోమన్నారు. ముందుగానే మేల్కొంటే మాత్రం మంచిదని సూచించారు. హైదరాబాద్‌లో జరిగిన పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయని తెలిపారు. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని అందుకే ప్రక్షాళన చేపట్టినట్టు తెలిపారు. చెరబట్టిన వారి నుంచి హైడ్రాతో చెరువులను విడిపిస్తున్నామన్నారు. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడబోమన్నారు. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదులుకోవాలని ఆక్రమణదారులకు ఆఫర్ ఇచ్చారు. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతామని హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తామన్న రేవంత్... ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. మూసీ నాలాల్లో ఉన్న శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. నివాసితులైన 11వేల మందిలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని భరోసా కల్పించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇకపోతే తెలంగాణ సాధించుకున్న తరువాత విద్యార్థుల్లో, ఉద్యమకారుల్లో , ప్రజల్లో ఎంతో అసంతృప్తిగా ఉందని.. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కొత్తగా నియమించి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు. తెలంగాణలో అవలక్షణాలతో డ్రగ్స్ బానిసలయ్యారన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. పోలీస్ ఉంటే ఉద్యోగం కాదు.. ఇది ఎమోషన్ , బాగోద్వేగం.. డ్రగ్స్ , గంజాయి, సైబర్ క్రైమ్స్‌పై మీరు బలంగా పని చేస్తారని మీ పై పూర్తి విశ్వాసం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణాలో పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ప్రజల కుల వృత్తులను ఆదుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. దేశ చరిత్రలోనే 18 వేల కోట్లు రూపాయలు కడుపు కట్టుకొని రైతుల అకౌంట్లలో జమ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, రుణ మాఫీతో రైతన్నల కళ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. పేదల పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుందని, 11 వేల మంది బాధితులకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ పోలీస్ అకాడేమి నుండి ఈరోజు 547 సబ్ ఇన్స్‌పెక్టర్లు పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారిలో 145 మంది మహిళా ఎస్ఐలు, 402 మంది పురుషులు ఉన్నారు. 547 లో 401 మంది సివిల్ ఎస్ఐలు ఉన్నారు. అలాగే 547లో 472 మంది గ్రాడ్యూట్స్, 75 మంది పోస్ట్ గ్రాడ్యుఎట్స్ ఉన్నారు. వీరిలో 248 మంది ఎస్ఐలకు బీ టెక్ బ్యాక్ గ్రౌండ్ ఉంది. పరేడ్ కమాండర్‌గా మహిళా ఎస్ఐ పల్లి బాగ్యశ్రీ వ్యవహరించారు. ట్రైనింగ్ పూర్తిచేసుకున్న వారిలో అత్యధికంగా 26 నుంచి ముప్పై వయసు గల అభ్యర్థులు ఉన్నారు. 283 మంది 26 నుంచి 30 సంవత్సరాల వయసు కలవారు శిక్షణ పొందారు. అలాగే 182 మంది 25 ఏళ్ళ లోపు వయసున్నవారు సబ్ ఇన్స్‌పెక్టర్లుగా శిక్షణ పొందారు. లా అండ అర్డర్ పరిరక్షణలో పోలీసులదే కీలక పాత్ర అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పోలీసులపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ గంజాయిపై పోలీసు సిబ్బంది ఉక్కుపాదం మోపుతున్నామన్నారని ప్రశంసించారు. ప్రజల అవసరాలు తీర్చేవిధంగా కాంగ్రెస్ ప్రజాపాలన చేస్తోందని స్పష్టం చేశారు. గత సర్కార్ హయాంలో టిఎస్ పిఎస్ సిలో లీకేజీలు జరిగాయని, నిరుద్యోగల అసంతృప్తితోనే ప్రజాపాలన వచ్చిందని రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రేవంత్ వివరించారు. టిఎస్ సిపిఎస్ పై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవని, గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి వచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు వరసగా ఇస్తున్నామని వివరించారు. ఇదే వేదికపై నుంచి పోలీసులకు వరాలు ప్రకటించారు. పోలీసుల పిల్లల కోసం రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించ బోతున్నట్టు వెల్లడిరచారు. హైదరాబాద్‌లో ఒకటి వరంగల్‌లో రెండోది నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో 50 ఎకరాల్లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే రెండేళ్లలో హైదరాబాద్‌లో పోలీస్ స్కూల్ ప్రవేశాలు మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీసు ఉద్యోగమనేది బాధ్యతమాత్రమే కాదని... భావోద్వేగమని అన్నారు. తెలంగాణను పునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు రేవంత్. ఏ సమస్య వచ్చినా ముందుగా అందుబాటులో ఉండేది పోలీసులేనని అందుకే వారు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. తెలంగాణను కాపాడుకునేందుకే ఖాకీ డ్రస్సులనే విశ్వాసం ప్రజలకు కల్పించాలని అన్నారు. అదే టైంలో తెలంగాణ యువతను వ్యసనాల బారిన పడేస్తున్న డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలపై ఉక్కు పాదం మోపాలని సూచించారు. అందరిని చూస్తోంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న నమ్మకం కలుగుతోందన్నారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని... డ్రగ్స్ పేరు వింటేనే వెన్నులో వణుకు పుట్టాలని అన్నారు. కాస్మెటిక్ పోలీసింగ్ కాకుండా కాంక్రీట్ పోలీసింగ్ అవసరమని సిఎం రేవంత్ అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే నేరస్తులకు కాదన్నారు. తెలంగాణ అభివృద్ధిలో పోలీసుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. యువత ప్రాణత్యాగంతో సాధించుకున్న తెలంగాణ తొమ్మిదేళ్లుగా అనేక సమస్యలు ఎదుర్కొందన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదని గుర్తు చేశారు. అన్నింటినీ చూసిన ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని తెలిపారు. వారి దయతో ప్రజాప్రభుత్వ ఏర్పడిరదని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన మూడు నెల్లోనే 30 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేసినట్టు పేర్కొన్నారు. ఒక్కో వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ వచ్చామని ఇప్పుడు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా ప్రక్షాళించామన్నారు. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేసారు. తెలంగాణలో నిరుద్యోగ యువకులు ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారని ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం పెట్టుబడులు తీసుకురావడం, ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా రైతన్నలు, నేతన్నలు, గీతన్నలను ఆదుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో డిజిపితో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## గాల్లో దీపంలా తెలంగాణ విద్యావ్యవస్థ

హైదరాబాద్:

కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ గాల్లో దీపంలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సార్లు లేని బడులు, లెక్చరర్లు లేని కాలేజీలు, చివరకు చాక్‌పీసులు `డస్టర్లులేని స్కూళ్లు, అద్దె చెల్లించలేదని కాలేజీకి తాళాలు, రోడ్లపైకి విద్యార్థులు తెలంగాణలో కనిపిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలకు సంబంధించిన పలు వార్త కథనాలను షేర్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా గ్రాంట్స్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని కేటీఆర్ విమర్శించారు. విద్యాశాఖకు మంత్రి లేదని.. శాఖను దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి దిక్కు లేదని అన్నారు. పదుల సంఖ్యలో ఢల్లీకి చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి మీ సొంత నియోజకవర్గంలో అధ్యాపకులు లేక విద్యార్థులు టీసీలు తీస్కొని వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే విద్యా శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష జరిపి సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లల బంగారు భవిష్యత్తుతో చెలగాటం వద్దని హెచ్చరించారు.

### ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదు



హిమాచల్ ప్రదేశ్‌లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలు అంటూ ప్రజలపై పథకాల వర్షం కురిపించింది. తీరా ఎన్నికల్లో గెలిచాక.. ఆర్థిక నష్టాల కారణంగా హామీలను తీర్చడం భారంగా మారింది.. దీంతో హిమాచల్ లోని కాంగ్రెస్ సర్కార్ గంజాయి సాగుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గంజాయి సాగు ద్వారా ఏడాదికి రూ.2000 కోట్లు సమకూరుతాయని అంచనా వేసింది.. హిమాచల్ ప్రదేశ్‌లో గంజాయి సాగు చేయాలన్న నిర్ణయంపై శాసనసభలో చర్చ నిర్వహించింది. కమిటీ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయంపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేస్తూ ట్వీట్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం నియంత్రిత పద్ధతిలో గంజాయిసాగు చేయాలని నిర్ణయించడాన్ని తప్పుబట్టారు. గ్యారెంటీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో గంజాయి సాగు చేయించేందుకు సిద్ధపడటం సరికాదన్నారు. ఇంతకన్నా సిగ్గుమాలిన చర్య ఇంకోటి ఉండదని దుయ్యబట్టారు. గ్యారంటీలు అమలు చేయలేక గంజాయి సాగు చేయమంటారా?.. ఇది మీ పార్టీ జాతీయ విధానమా అంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్.. రాహుల్ గాంధీని ప్రశ్నించారు. ముందుగా.. గంజాయి సాగు చేయాలని నిర్ణయించిన తర్వాత.. రెవెన్యూ శాఖ మంత్రి జగత్ సింగ్ నేగి నేతృత్వంలో శాస్త్రవేత్తలు, ఉద్యానవన నిపుణులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పీకర్ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. తాజాగా, కమిటీ నివేదిక శాసనసభలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవ ఆమోదం పొందింది. దీనికి ప్రతిపక్ష బీజేపీ సభ్యులు కూడా మద్దతు ఇవ్వడం విశేషం.. అయితే, ఇదే విషయాన్నిఃఖా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుబట్టారు. ఇదేనా మీ పార్టీ జాతీయ విధానమా అంటూ ట్విటర్ వేదికగా రాహుల్ గాంధీని ప్రశ్నించారు కేటీఆర్..

# వరదలతో రాష్ట్రంలో అపార నష్టం

**మొదటిపేజీ తరువాయి**

వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం రాష్ట్ర పర్యటనకు వచ్చింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వలన ప్రాణనష్టం తగ్గించగలిగామని సిఎస్ తెలియజేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారని సి.ఎస్ కేంద్ర బృందానికి తెలియజేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సి.ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సి.ఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సి.ఎస్ తెలియజేశారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో ఔఆఓం మద్దతు కావాలని సి.ఎస్ కేంద్ర బృందాన్ని కోరారు. భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్‌ల సమస్యను కూడా సీఎస్ ప్రస్తావించారు. ఈ సవాళ్లు ఎదుర్కోవడంలో కేంద్రం సహకారాన్ని కోరారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో భారీ చెట్లు కూలిన సంఘటనలను, పర్యావరణ విపత్తు సమస్యను కూడా సి.ఎస్ ప్రస్తావించారు. విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ వరదల కారణంగా సంభవించిన నష్టాలను, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని కేంద్ర బృందానికి వివరించారు. వరద నష్టం ప్రాథమిక అంచనాలు రూ.5,438 కోట్లుగా ఉన్నాయని, పూర్తిస్థాయి అంచనా ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని ఆయన తెలియజేశారు.




## గ్రేటర్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం..

**నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి**

హైదరాబాద్:

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీ.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి ద్వారా సమకూర్చిన కొత్త చేత తరలింపు బారో (వీల్ బారో ఫ్రేమ్) లను పారిశుద్ధ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా, చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి అధికారులు తెరవగా ప్రజలను చైతన్యవంతులుగా చేయాలని కోరారు. పరిసరాలు శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలనే సూచన చేశారు. పారిశుధ్య కార్మికులకు సహకరించాలి, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కొత్త వీల్ బారోస్ వల్ల పారిశుద్ధ కార్మికులకు కొంత శ్రమ తగ్గి, చెత్త తరలింపు సులభతరం అవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్, శానిటేషన్ డీఈ వెంకటేష్, ఎస్ ఎఫ్ జే, ఎస్ ఎఫ్ ఏ లు, కాంగ్రెస్ నాయకుడు పవన్ కళ్యాణ్, స్థానిక కాలనీ వాసులు సాయి కుమార్, నరేష్, విశ్వ, జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ గురివిందగింజలే..!

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యంగా పార్టీలు మారిన ఎమ్మెల్యేలపై ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన కీలకమైన తీర్పు మేరకు భద్రాచలం, ఖైరతాబాద్, స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేలపై స్పీకర్ వేటు వేసినా లేదా అంతకు ముందే ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్, కడియం శ్రీహరిలు పార్టీ డైరెక్షన్‌లో రాజీనామా చేసినా ఆయా స్థానాల్లో ఉప ఎన్నికలు తప్పవనే ఊహాగానాల నేపథ్యంలో ఆ మూడు సెగ్మెంట్లలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.

### భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో

కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల నడుమ సోషల్ మీడియా వార్ మొదలైంది. మీ నేత (తెల్లం) పార్టీ మారారని బిఆర్ఎస్ వాళ్ళు అంటుంటే కాదు మీ నేతే (రేగా) ముందుగా పార్టీమారి దారి చూపించారని కాంగ్రెస్ వాళ్ళు వాట్సప్ గ్రూపుల్లో పోస్టులు చేస్తూ పరస్పరం కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఆ పోస్టులు చూసి విసుగెత్తిన తటస్థులు దొందూ..దొందే.. అంటూ అది మరచి ఇపుడు విమర్శలు ఎందుకంటున్నారు. అయితే హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర రాజకీయం రసవత్తరంగా మారుతోంది.

### భద్రాచలంపై టీడీపీ ఫోకస్

భద్రాచలం అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వస్తే గెలుపు మాదంటే మాదే అని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు జోస్యం చెబుతున్నారు. అయితే ఈసారి గెలుపు ఆ రెండు పార్టీలది కాదని, తామే భద్రాచలం సీటు గెలుచుకొని జెండా ఎగరేస్తామని తెలుగుదేశం నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. టిడిపి ఆంధ్రాలో అధికారంలో ఉన్నందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆనుకొని ఉన్న భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే పోటీ చేయడానికి టిడిపి తహతహలాడుతోంది. బిజెపి, జనసేన పార్టీల మద్దతుతో ఎలాగైనా అసెంబ్లీ సీటు గెలిచి తెలంగాణలో పాగా వేయాలని యోచిస్తోంది. విలీన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి ఇప్పిస్తామనే హామీతో తెలుగుదేశం భద్రాచలంలో గెలవడానికి సిద్ధం అవుతోంది. అందుకే ఉప ఎన్నిక రావాలని టిడిపి ఇపుడు బలంగా కోరుతోంది.

### పోటీచేయడం ఖాయం : కొత్తపల్లి

భద్రాచలం అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వస్తే ఖచ్చితంగా పోటీ చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిడిపి నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు (చర్ల) నినాదం ప్రతినిధికి తెలిపారు. భద్రాచలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, ఇంతకాలం తటస్థ వైఖరితో గెలుపు ఓటములను నిర్ణయించిన పార్టీ ఇపుడు ఉప ఎన్నిక వస్తే పోటీ చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గెలిచి తమ సత్తా చాటుతుందన్నారు. తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం రాబోతుందని, అయితే అది భద్రాచలం నుంచే మొదలౌతుందన్నారు.

### కాంగ్రెస్‌లో ఉప ఎన్నిక కయ్యం పెడుతుందా..?

అందరూ ఊహించినట్లుగా భద్రాచలం అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వస్తే కాంగ్రెస్ పార్టీలో కయ్యం తప్పదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన తెల్లం వెంకట్రావుకే టిక్కెట్ దక్కుతుందా లేక మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అడ్డుపడతారా అనేది రాజకీయ శ్రేణుల్లో ఆసక్తిగా మారుతోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య వర్గాల వారు ఎడముఖం పెడముఖంగా ఉంటున్నారు. నామినేటెడ్, పార్టీ పదవులు మాకంటే మాకే అని లీడర్లు ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. రోజురోజుకి ఈ గ్రూపుల నడుమ గ్యాప్ పెరుగుతోంది. అవసరమైనపుడు కలిసినట్లుగా కనిపిస్తున్నా అంతర్గతంగా ఆ గ్రూపుల నడుమ ఉప్పునిప్పుగానే ఉంది. ఇంతకాలం భట్టి వర్గం ఆధిపత్యంతో వన్ మాన్ ఆర్మీగా సాగిన భద్రాద్రి కాంగ్రెస్ రాజకీయం పొంగులేటి, తుమ్మల చేరికలతో మూడు ముక్కలాటగా తయారైంది. ఒకవేళ ఉప ఎన్నిక వస్తే కాంగ్రెస్ గెలుపు అంత సునాయాసం కాదని చర్చించుకుంటున్నారు.



# బిజెపిలోకి పార్వతి విజయ

## పార్టీ పెద్దలతో మంతనాలు

**రామకృష్ణాపూర్ (నినాదం న్యూస్):**మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ సీనియర్ మహిళా నాయకురాలు, కౌన్సిలర్ పార్వతి విజయ బిజెపిలో చేరనున్నట్లు సమాచారం. ఈ మేరకు మూడు రోజులుగా ఆమెతో బిజెపి రాష్ట్రస్థాయి నాయకులు మంతనాలు చేస్తున్నట్లు తెలిసింది. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు పెద్ద దిక్కుగా ఉన్న మహిళ నేత ఆమె. కొన్ని రోజుల క్రితం ప్రస్తుత చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రచారం కూడా జరిగింది. అయితే స్థానిక నేతలు కొంతమంది వ్యవహరించిన తీరుపై ఆమె ఆవేదన చెందినట్లు సమాచారం. విజయ వరుసగా రెండుసార్లు వార్డ్ మెంబర్‌గా ప్రస్తుతం కౌన్సిలర్‌గా గెలుపొంది కీలక ప్రజా ప్రతినిధిగా ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న క్యాత నపల్లికి ఒక టర్మ్ ఉపసర్పంచ్‌గా ఆమె పని చేసింది. అదే సమయంలో కొంతకాలం ఇన్చార్జి సర్పంచ్‌గా కూడా ఆమె ప్రజలకు సేవలు అందించింది. ఇక మున్సిపాలిటీగా ఏర్పాటైన తర్వాత మొదటిసారి జరిగిన ఎన్నికలలో 21వ వార్డు నుంచి ఆమె విజయం సాధించింది. సిపిఐ కంచుకోటగా ఉన్న ప్రాంతం నుండి ఆమె కౌన్సిలర్‌గా గెలిచి సంచలనం సృష్టించింది. నాటి తెలుగుదేశం హయాంలో వార్డ్ మెంబర్‌గా గెలిచి ఇప్పటివరకు కూడా క్యాతనపల్లిలో కీలక మహిళా నేతగా ఆమె ఎదిగారు. 2011లో మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఆమె టిఆర్ఎస్ లో చేరారు. ప్రస్తుతం క్యాతనపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా కొనసా గుతున్నారు. ఇటీవల జరిగిన అవిశ్వాస తీర్మానానికి సంబంధించి బిఆర్ఎస్ ఓడిపోతున్నదని తెలిసి కూడా కూడా ఆమె బిఆర్ఎస్ వైపే ఉండిపోయారు. వివిధ మహిళా సంఘాలు, పొదుపు సంఘాలలో కీలకంగా ఉంటూ ఆమె రాజకీయంగా ప్రస్తుతం మంచి స్థానంలో ఉన్నారు. అన్ని పార్టీల రాష్ట్రస్థాయి నేతలతో ఆమెకు సత్సంబంధాలు ఉన్నాయి. దీంతో ఆమెను పార్టీలో చేర్చుకునేందుకు బిజెపి నేతలు కూడా ఉత్సాహం చూపుతున్నట్లు సమాచారం. ఇక ఆమెకు రాష్ట్రస్థాయిలో ఒక పదవి కూడా ఇచ్చే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# పొన్నంను విమర్శించే స్థాయి సునీల్ రావుకి లేదు

## పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్




**కరీంనగర్, సెప్టెంబర్ 11(నినాదం న్యూస్):**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు చేసిన ఆరోపణలను జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ తీవ్రంగా ఖండించారు.నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ, సునీల్ రావు కు కంటి చూపు మందగించింది, అందుకే కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలు కనిపించడంలేదు. మేయర్ సునీల్ రావు పద్ధతి మార్చుకోవాలి ప్రజా సమస్యలు గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు చేసిన సునీల్ రావును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.నగర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన సునీల్ రావు గడిచిన 8 ఎండ్లలో నగరంలో చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలి ఈ జిల్లాకు చెందిన బిడ్డగా, కరీంనగర్ మాజీ ఎంపీగా ప్రస్తుత రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా నిరంతరం ప్రజా సమస్యలు ప్రజాసంక్షేమం కోసం జిల్లా అభివృద్ధి కోసం కష్టపడుతున్న పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి సునీల్ రావుకు లేదుదమ్ముంటే నగర అభివృద్ధిపై స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై చర్చకు రావాలి. స్మార్ట్ సిటీ పనుల అవినీతి సొమ్ముతో ఇల్లు కట్టుకున్నాడని సునీల్ రావు పై వస్తున్న ఆరోపణలకు ఏం సమాధానం చెబుతాడు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి బాబు, సర్దార్ దన్న సింగ్, వంగల విద్యాసాగర్, నూనె గోపాల్ రెడ్డి, నెల్లి నరేష్, పొరాండ్ల రమేష్, రాజ్ కుమార్, శ్రీరాముల రమేష్, పొతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**CHROME SILICON LIMITED**
(పూర్వపు) VBC Ferro Alloys Limited గా పిలువబడేది)
CIN: L27101TG1981PLC003223
రిజిస్టర్డ్ ఆఫీస్: 6-2-913/914, 3వ అంతస్తు, ప్రొగ్రెస్సివ్ టవర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004, తెలంగాణ రాష్ట్రం,
ఇ-మెయిల్ ఐడి: info@chromesilicon.com Website: www.chromesilicon.com

**వార్షిక సాధారణ సమావేశం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **CHROME SILICON LIMITED (పూర్వపు VBC Ferro Alloys Limited గా పిలువబడేది)** సభ్యుల యొక్క 42వ వార్షిక సాధారణ సమావేశం (AGM) తేది **14 ఆగస్టు, 2024** నాటి సదరు నోటీసులో తెలిపిన విధముగా వ్యాపారం యొక్క సదరు ఐటముల లావాదేవీలు చేయుటకు వీడియో కాన్ఫరెన్స్ (VC)/ ఇతర ఆడియో విజువల్ విధానాలు (OAVM) ద్వారా **30 సెప్టెంబర్, 2024 సోమవారం రోజున మ. 3.00 గం.లకు** నిర్వహించబడును. AGM యొక్క సమావేశ నోటీసుతో కలుపుకొని ఆర్థిక సంవత్సరం **2023-2024** కొరకు వార్షిక రిపోర్టును కంపెనీ/డిపాజిటరీల వద్ద నమోదైన ఇ-మెయిల్ చిరునామాలు కలిగిన కంపెనీ సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపడమైనది మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన సర్క్యులర్స్‌ను అనుసరించి భౌతిక హాజరు లేకుండా సమావేశం నిర్వహించబడును. AGM ప్రకటన మరియు వార్షిక నివేదిక మా వెబ్‌సైట్ **www.chromesilicon.com** నందు అప్‌లోడ్ చేయబడినది.

SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 మరియు కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్, 2014లోని రూల్ 20తో చదువబడు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 యొక్క నిబంధనలను అనుసరించి ఎలక్ట్రానిక్ పద్ధతిలో వారు ఓటు వేయటానికి భౌతిక లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలు ఉన్న సభ్యులందరికీ ఇ-ఓటింగ్ సదుపాయం కంపెనీ ఏర్పాటు చేసింది. రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు విధానం నోటీసులో భాగంగా ఇ-ఓటింగ్ సూచనలు లభించును. కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్లు న్యాయపరమైన మరియు పారదర్శక పద్ధతిని అనుసరించి ఇ-ఓటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీగా ఎ.జె.శర్మను నియమించినారు. ఇ-ఓటింగ్ సదుపాయం కొరకు మెస్సర్స్ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (CDSL) యొక్క సర్వీసులను కంపెనీ నియమించింది మరియు అవి **www.evotingindia.com** వద్ద లభ్యమగును.

ఎ. అన్ని వ్యాపారాలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ ద్వారా లావాదేవీలను చేయవచ్చును.
బి. కటాఫ్ తేదీ అనగా **23 సెప్టెంబర్, 2024** నాటికి భౌతిక రూపంలో లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు నోటీసు పేర్కొన్న విధముగా వ్యాపారాల ఐటములపై ఎలక్ట్రానిక్ పద్ధతిపై వారి ఓటు వేయవచ్చును. AGM సమయంలో ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్ కొరకు సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు కటాఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారి షేర్‌హోల్డింగ్‌కు సమాంతరముగా ఉండును.
సి. కంపెనీ వారు ఇ-మెయిల్ ద్వారా అన్ని నోటీసులు పంపుట 05.09.2024 నాటికి పూర్తి చేయడమైనది.
డి. **రిమోట్ ఇ-ఓటింగ్ సెప్టెంబర్ 27, 2024న ఉ. 09.00 గం.లకు ప్రారంభమై సెప్టెంబర్ 29, 2024న సా.5.00 గం.లకు ముగియును.** ఆ తరువాత రిమోట్ ఇ-ఓటింగ్ విధానము CDSL ద్వారా నిలిపివేయబడును మరియు సదరు తేదీ దాటిన తర్వాత ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ఓటింగ్ అనుమతించబడదు. వాటాదారుడు తీర్మానంపై ఒకసారి ఓటు వేసిన తరువాత, తదుపరిగా దానిని మార్చుటకు వీలులేదు.
ఇ. కటాఫ్ తేదీ అనగా **23 సెప్టెంబర్, 2024** నాటికి షేర్లను కలిగి ఉన్న మరియు సమావేశ నోటీసు పంపిన తరువాత కంపెనీలో సభ్యుడైన ఎవరేని వ్యక్తి కంపెనీ వెబ్‌సైట్ **www.chromesilicon.com** పై AGM యొక్క నోటీసును చూడవచ్చును. అటువంటి వ్యక్తి నోటీసులో ఇ-ఓటింగ్ క్రింద తెలుపబడిన సూచనలను అనుసరించవచ్చును.
ఎఫ్. VC/OAVM సదుపాయం ద్వారా AGMలో హాజరైన సభ్యులు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మాణాలపై వారి ఓటు వేయని వారు మరియు అలా చేయకుండా నిరోధించబడిన వారు CDSL రిమోట్ ఇ-ఓటింగ్ విధానము నుండి VC/OAVM ద్వారా AGM సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ విధానము ద్వారా ఓటు వేయుటకు అర్హులు.
జి. AGMకు ముందస్తుగా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు వేసిన సభ్యులు VC/OAVM ద్వారా AGMకి హాజరు కావచ్చును, కానీ మరలా వారు ఓటు వేయుటకు అనుమతించరు.
హెచ్. రిమోట్ ఇ-ఓటింగ్ విధానముకు సంబంధించి ఏదేని విచారణలు లేదా అభ్యంతరములు ఉన్నచో వాటాదారుల కొరకు తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs)ని వాటాదారులు రిఫర్ చేయవచ్చును మరియు వాటాదారుల కొరకు రిమోట్ ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ **www.evotingindia.com**పై హెల్ప్ సెక్షన్ నందు లభ్యమగును లేదా శ్రీ పి.వి.రావు, పూర్తి కాలపు డైరెక్టర్, 6-2-913/914, 3వ అంతస్తు, ప్రొగ్రెస్సివ్ టవర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్- 500004 వారిని సంప్రదించవచ్చును లేదా శ్రీ ఆర్. ధర్మేందర్, CFO, 6-2-913/914, 3వ అంతస్తు, ప్రొగ్రెస్సివ్ టవర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్- 500004 వారిని సంప్రదించవచ్చును లేదా **vbcfal-hyd@gmail.com**కు ఇ-మెయిల్ పంపవచ్చును, టెలి: 23301200/1230 లేదా శ్రీ పి.వి. శ్రీనివాస రావు/ శ్రీ ఇ.ఎస్.కె. ప్రసాద్, సీనియర్ మేనేజర్, వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, "AURUM", 4వ & 5వ అంతస్తులు, ప్లాట్ నెం.57, జయభేరి ఎన్‌క్లేవ్ ఫేజ్-2, గచ్చిబౌలి, హైదరాబాద్- 500032, ఇ-మెయిల్: **invester.relations@vccipl.com** లేదా **info@vcciplindia.com**, టెలి: 040-23818475పై సంప్రదించవచ్చును.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91లో నిబంధనలను అనుసరించి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్ల కొరకు షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములను మరియు సభ్యుల రిజిస్ట్రార్ వార్షిక సాధారణ సమావేశ ప్రయోజనార్థం కొరకు **23 సెప్టెంబర్, 2024 నుండి 30 సెప్టెంబర్, 2024 (రెండు రోజులతో కలుపుకొని)** వరకు మూసివేయబడును.

బోర్డు డైరెక్టర్ల ఆదేశానుసారం
Chrome Silicon Limited తరపున
సం/- పి.వి.రావు
పూర్తి కాలపు డైరెక్టర్
(DIN : 00149599)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06.09.2024

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
**మెహిదీపట్నం బ్రాంచ్,** 12-2-460/1/జి, జీవన్ కళ్యాణ్ నగర్, అంబా థియేటర్ దగ్గర, మెహిదీపట్నం, హైదరాబాద్-500028.
ఫోన్: 040-23421651, 23421652,
ఇ-మెయిల్: mehipp@bankofbaroda.com, వెబ్‌సైట్: www.bankofbaroda.com

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీ ఇంజపూరి సుభాష్ బాబు, చిరునామా: కేరాఫ్: ఇంజమూరి జాన్ లాజర్, 4-60/1, సుబ్బయ్య నాయుడు పేట, ఇరగవరం మం॥, కాకిలేరు, వెస్ట్ గోదావరి, ఆంధ్రప్రదేశ్ -534320 మరియు 2-240, 2వ అంతస్తు, సమత కో-ఆపరేటివ్ సొసైటీ దగ్గర, అల్విన్ కాలనీ, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. రుణ ఖాతా నెం. 29920600005080. | మొత్తం బకాయిలు: రూ. 24,70,323/- + 10.09.2024 నుండి వడ్డీ + ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (తక్కువ రికవరీ ఏవైన ఉంటే) | Vehicle: MG Hector Reg. No. TS07KF4647 CH. NO. MZ7HD1P2A6H100311 E. No. 463445924223130 MFG/Model: Hector Smart 1334 DBM BSVI Colour: Starry Black MFG Month/Year: Jan-22 | రూ. 19,00,000/- (రూపాయలు పంతొమ్మిది లక్షలు మాత్రమే) | రూ. 1,90,000/- (రూపాయలు ఒక లక్ష తొంభై వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) | |

**ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 29920015181219, IFSC కోడ్ BARB0MEHDIP, బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, మెహిదీపట్నం బ్రాంచ్.**

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేది/రోజు/సమయం: 24.10.2024, గురువారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 22.10.2024, మంగళవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 21.10.2024, సోమవారం ఉ. 10.30 గం.ల నుండి సా. 04.00 గం.లలోగా (బ్రైట్ సెక్యూరిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, 2-460/1/జి, జీవన్ కళ్యాణ్ నగర్, అంబా థియేటర్ దగ్గర, మెహిదీపట్నం, హైదరాబాద్-500028 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి ఫోన్ నెం. +91 9989894455 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు **https://bob.auctiontiger.net** కు రిఫర్ చేయవలెను).

తేది: 10.09.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate
ఉప్పల్ బ్రాంచ్, 1-46/1, ఓం సాయి నిలయం, ఉప్పల్ మెట్రో స్టేషన్ సమీపాన, రింగ్ రోడ్, ఉప్పల్, హైదరాబాద్- 500039.
సంప్రదించు నెం. 040-23438713/ 23438714
e-mail:cb0670@canarabank.com

**స్వాధీనతా ప్రకటన (సెక్షన్ 13(4)) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 2002 యొక్క 54) (ఇకముందు "చట్టము"గా తెలియజేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **కెనరా బ్యాంక్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు **తేదీ: 06.07.2024తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **రుణగ్రహీతలు: మెస్సర్స్ ఆక్వా పాలీప్లాస్ట్ ప్రొప్రైటర్: శ్రీ నగిడి జగన్ మోహన్ రెడ్డి తండ్రి ఎన్. కృష్ణా రెడ్డి, ఆఫీస్: ప్లాట్ నెం.80ఎ/ 80బి, ఫేజ్- 3, ఐడిఏ చర్లపల్లి, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్ జిల్లా, తెలంగాణ- 500051, ప్రొప్రైటర్: శ్రీ నగిడి జగన్ మోహన్ రెడ్డి తండ్రి ఎన్. కృష్ణా రెడ్డి, నివాసం: ఇం.నెం. 4 9 1 1, బుద్ధా నగర్, పీర్జాదిగూడ, హైదరాబాద్- 500039, హామీదారు: శ్రీ ఉదయ్ శంకర్ సాగర్, డోర్ నెం. 1-7-71/67/ఎ, ప్లాట్ నెం.67, దేవి నిలయం, మహేశ్వరి నగర్, స్ట్రీట్ నెం. 8, హబ్సిగూడ- 500007** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **రూ. 2,06,77,192/- (రెండు కోట్ల ఆరు లక్షల డెబ్బై ఏడు వేల నూట తొంభై రెండు మాత్రమే)**లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ సంతకందారు ఈ క్రింద తెలిపిన ఆస్తిని **తేదీ: 9 సెప్టెంబర్, 2024న** స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **కెనరా బ్యాంక్** వారికి చెందిన బకాయి మొత్తము **రూ. 2,06,77,192/-** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

సదరు చట్టములోని సెక్షన్ 13(8) సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు ఇదియే సరియైన సమయమని భావించమని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

**స్థిరాస్తి వివరణ:** శ్రీ ఉదయ్ శంకర్ సాగర్ పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, హబ్సిగూడ గ్రామం, సర్వే నెం.లు 30 మరియు 31లలోని ప్లాట్ నెం.67లో 200 చ.గ.ల విస్తీర్ణము గల భూమితో పాటు డోర్ నెం. 1-7-70-67/ఎ (మున్సిపల్ రికార్డ్ ప్రకారం డోర్ నెం. 1-7-71/67/ఎ) గల నివాస గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.62, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.66, **పడమర:** ప్లాట్ నెం.68.

తేది: 09.09.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate
పత్తర్‌గట్టి హైదరాబాద్ బ్రాంచ్,
ఫోన్ నెం. ఫోన్ నెం. 8978633621
e-mail id:cb0608@canarabank.com

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడు విధంగా స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.**

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టగా వాటిని **కెనరా బ్యాంక్, పత్తర్‌గట్టి బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి **నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనము** చేసుకొని, **కెనరా బ్యాంక్, పత్తర్‌గట్టి బ్రాంచ్, హైదరాబాద్** వారికి బకాయి ఉన్న మొత్తం **రూ.42,96,226.39 (రూపాయలు నలభై రెండు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల ఇరవై ఆరు మరియు పైసలు ముప్పై తొమ్మిది మాత్రమే) + 04.09.2024** నుండి వర్తింపుతో లెక్కించని వడ్డీ మరియు ఇతర బ్యాంక్ ఛార్జీలతో **మెస్సర్స్ అయాజ్ బ్రదర్స్** నుండి వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను **ఎక్కడ ఎలా వుందో ఏది ఎలా వుందో, ఏదైతే ఎలా వుందో అది అలానే** ప్రాతిపదికన **09.10.2024న** అమ్మబడును.

**ఇ-వేలం తేది & సమయం: 09.10.2024న ఉ॥ 11.30గం॥ల నుండి మ॥ 12.30గం॥ల వరకు**
**బయానాను తేది: 08.10.2024న సా॥ 5.00గం॥లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను.**

ఆస్తి వివరములు మరియు పూర్తి వివరణ: హైదరాబాద్, దూద్‌బౌలి లోపల, **168.05** చ॥మీ॥లకు సమానమైన **201** చ॥గ॥ల విస్తీర్ణము, ఎంసిహెచ్ నం. **20-2-875** గల ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఇ.నం. **20-2-870**, దక్షిణం: ప్యాసేజ్, తూర్పు: షాపు నం. **20-2-871 నుంచి 874**, పడమర: హౌసింగ్ బోర్డు ఆస్తి. మహమ్మద్ అయాజ్ హుస్సేన్.

**ఆస్తి కొరకు రిజర్వు ధర: రూ. 1,04,84,000/-**
**మరియు బయానా: రూ.10,48,400/-**

రిజర్వుధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, పత్తర్‌గట్టి బ్రాంచ్ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయవలెను లేదా కెనరా బ్యాంక్, పత్తర్‌గట్టి బ్రాంచ్ మరియు **ఖాతా నెం. 209272434, IFSC Code: CNRB0000608** ఖాతాకు **తేది: 08.10.2024న సా. 5.00** గం.లలోగా జమ అయ్యేలా RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయవలెను.

బ్యాంక్‌కు తెలిసి తాకట్టు రుణభారములు ఏమి లేవు. ఆస్తి బ్యాంక్ యొక్క లాంఛనప్రాయ స్వాధీనత క్రింద ఉంది. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వారి వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన "ఇ-ఆక్షన్"ను రిఫర్ చేయగలరు లేదా శ్రీ మహమ్మద్ అయూబ్, పత్తర్‌గట్టి బ్రాంచ్, హైదరాబాద్, కెనరా బ్యాంక్, ఫోన్ నెం. **8978633621** వారిని ఏదేని పని దినమున కార్యాలయ వేళలల్లో సంప్రదించవచ్చును.

అధీకృత అధికారి ముందస్తు అనుమతితో తేది: **07.10.2024న ఉ॥ 11.00గం॥ మరియు మ॥ 3.00గం॥ల** మధ్య ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును.

వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: మెస్సర్స్ **PSB Alliance (Ebkray)**, మొబైల్ నెం. **8291220220**, ఇ-మెయిల్: **support.ebkray@psballiance.com**, వెబ్‌సైట్: **https://ebkray.in/**

తేది: 05.09.2024, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# గంగారం మోడల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

## కాంట్రాక్టర్లు నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

**కాటారం, సెప్టెంబర్ 11 నినాదం న్యూస్ :** కాటారం మండలంలోని గంగారం మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ ఈసందర్భంగా మన ఊరు మనబడి పనులు జరుగుతున్న తీరును క్లుప్తంగా పరిశీలించారు. మన ఊరి మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పనులను శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో కొనసాగించి అందించాలన్నారు. నాణ్యత విష యంలో ఎలాంటి ఆటుపోట్లు కలిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం విద్యార్థుల భవితవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో కోట్ల నిధులను ఖర్చు చేస్తుందని, అలాంటి పనులను సదరు కాంట్రాక్టర్లు నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల తమ భవితవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గుత్తేదార్లు తమ ముందుచూపుగా వ్యవహరించుకోవాలన్నారు. వెను వెంటనే పనులను పూర్తి చేసి పాఠశాల సిబ్బందికి అందజేసి అందుబాటులోకి తీసుకురావాలని సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆదేశించారు. వారివెంట మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, సంబంధిత ఏఈఈతో పాటు మోడల్ పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన లేతకరి కవిత రాజయ్య

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 నినాదం న్యూస్ :** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్టీ కాలనీలో ఘన నాధుడి మండపం వద్ద లేతకరి కవిత రాజయ్య దంపతుల ఆధ్వర్యంలో బుధవారం నాడు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు గణపతి నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా ముందుగా దంపతులు గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

**కాళేశ్వరంలో గణపతి హెూమం**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 నినాదం న్యూస్ :** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో వినాయక నవరాత్రులు ఆలయ అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు గణపతి హెూమం పూర్ణహుతి నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఏ మారుతి, సూపరింటెడెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ మాజీ ధర్మకర్తలు పాల్గొన్నారు.

# గందర గోళంగా పరిష్కార వేదిక

- ఆటంకాలతో కొనసాగిన రామగుండం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం
- డివిజన్లలో అభివృద్ధిపై కార్పొరేటర్ల నిరసన






**గోదావరిఖని టౌన్ (నినాదం):**రామగుండం కార్పొరేషన్‌లోని పలు డివిజన్‌లో సమస్యలు ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేయవలసిన రామగుండం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వేదిక అయోమయ పరిస్థితులకు దారి తీస్తుంది. ఇప్పటికే కొన్ని డివిజన్ లో ప్రజలు నరకయాతన పడుతుంటే పరిష్కారానికి చూపించాల్సిన ప్రజావేధిక గందరగోళంగా మారింది. నిలదీతలు, ప్రశ్నలు, విమర్శలతో కౌన్సిల్ సమావేశం ముగిసింది. మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన కౌన్సిల్ సమావేశం రసాభాసంగా మారింది. కార్పొరేషన్ లోని పలు డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించడం లేదని అయ్యా డివిజన్లకు సంబంధించి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని కార్పొరేటర్లు మేయర్ పోడియం ముందు బైఠాయించగా మరో కార్పొరేటర్ రామగుండం ఎరువుల కర్మకారం నుండి వెలువడుతున్న విష వాయువులతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ సమస్యను పరిష్కరించాలని నిలదీశారు. అలాగే కావాలనే తమ డివిజన్ లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదని వెంటనే తమ డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని లేకపోతే దీక్షకు సైతం సిద్ధమని హెచ్చరించగా మరో కార్పొరేటర్ తమ డివిజన్లో అభివృద్ధి పనులు చేపట్టకపోతే ఆత్మహత్యకైనా సిద్ధమేనని హెచ్చరించారు. అయితే కార్పొరేషన్‌లోని సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు జరగాల్సిన కౌన్సిల్ సమావేశాలు పాలకుల ఇష్టారాజ్యంతో జరుగుతున్నాయని ప్రతిపక్షం టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశం గందరగోళానికి దారితీసింది. అయితే అభివృద్ధి పై చర్చ జరుగుతున్న సమయంలో ఆయా డివిజన్ లో ఉన్న సమస్యలపై స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు నిలదీశారు. ప్రధానంగా రామగుండం ఎరువుల కర్మాగారం నుంచి వెలబడుతున్న విషపూరిత రసాయనాలను కాలువలోకి వదలడంతో విపరీతమైన దుర్వాసనతో స్థానికంగా ఉండే 12.13. 35 డివిజన్లకు చెందిన ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఆయా డివిజన్ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ ఎఫ్ సీఎల్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని కార్పొరేటర్లు ప్లకార్డులను పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే 25 వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు తమ డివిజన్ లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదని నగర మేయర్ పోడియం ముందు బైఠాయించి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అయితే దీనిపై స్పందించిన నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ... అభివృద్ధి విషయంలో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో చర్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే రామగుండం ఎరువుల కర్మాగారం నుండి ఎటువంటి రసాయనాలు వెలువడకుండా యాజమాన్యంతో మాట్లాడి సమస్య రాకుండా పరిష్కారం చేస్తామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు.

# మహిళల భద్రతే షి టీమ్ లక్ష్యం

- విద్యార్థులు సెల్ఫోన్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
- మహిళలను గౌరవిద్దాం... మహిళలను బతకనిద్దాం
- షి టీమ్ అధికారి శ్రీలత, పట్టణ సిఐ వరగంటి రవి




**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):** మహిళల భద్రతే షి టీమ్ లక్ష్యమని మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారికి అండగా షి టీమ్ అందుబా టులో ఉంటుందని విద్యార్థులకు నిర్వహించిన అవగా హన కార్యక్రమంలో షీ టీం అధికారి శ్రీలత పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల కాకతీయ మహిళ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగా హన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, మహిళల పట్ల ఎవరు అసభ్యకరంగా ప్రవర్తించ కూడదని అలా చేస్తే వారికి చట్టంలో కఠినమైన శిక్షలు ఉంటాయని వారు తెలిపారు. మహిళలకు అండగా షి టీం ఎప్పుడూ పని చేస్తూ ఉంటుందని ఏ సమస్య వచ్చిన స్థానిక పోలీసులకు గాని షీ టీం అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. విద్యార్థి దశ నుండే కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకుంటే భవిష్యత్తు బంగారు బాటలో ఉంటుందని మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇప్పటినుండే కష్టపడి చదువుకోవాలని వారికి సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అంతేకాకుండా సెల్ఫోన్ కు ఎంత దూరంగా ఉంటే అంత భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. సెల్ఫోన్ వాడకం ద్వారా మంచి ఎంత ఉందో అంతకంటే ఎక్కువగా చెడు ఉంటుందని కాబట్టి సెల్ఫోన్ అవసరాన్ని బట్టి మాత్రమే వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మీకు ఎప్పుడు ఎలాంటి సమస్యలు ఉన్నా మీ తల్లిదండ్రులకు కానీ మీ గురువులకు లేదా స్థానిక పోలీసులకు షీ టీం సభ్యులకు తెలపాలని వారు ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధి అంతం

## ఎయిడ్స్ పై లారీ డ్రైవర్ లకు అవగాహన



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):** హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండడం వల్లనే ఆ వ్యాధిని అంతం చేయవచ్చునని, ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ డిఎస్ఆర్సి కౌన్సిలర్ బత్తుల బబిత అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులచే ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బబిత మాట్లాడుతూ వృత్తిలో భాగంగా చాలా రోజులపాటు ఇంటిని వదిలి సుదూర ప్రదేశాలకు వెళ్లవలసి వస్తుందని, అలాంటి సమయంలో పర స్త్రీలతో కలవడం వల్ల హెచ్ఐవి వచ్చే అవకాశాలు ఉన్నాయని డ్రైవర్స్ కు తెలియజేశారు. హెచ్ఐవి సోకిన వ్యక్తులు అధైర్య పడకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకొని సరియైన మందులు వాడడం ద్వారా ఆ వ్యాధిని పెరగకుండా చూడవచ్చునని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి అనేకమైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మంచి ఆరోగ్యంతో పాటు మంచి కుటుంబాన్ని ఏర్పరచుకొని ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని దీని ద్వారా మన శరీరంలో ఉన్న రుగ్మతల గురించి తెలుసుకునే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య, అధ్యక్షులు రామస్వామి, ప్రధాన కార్యదర్శి రియాజ్ తోపాటు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

**సంపాదకీయం**

# రాజకీయ అవినీతిపై ఉద్యమించాల్సిందే !

రాజకీయ అవినీతిపై పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. రెండు రాష్ట్రాల్లో ఇప్పటికే అప్పులపై శ్వేతపత్రాలను విడుదల చేశారు. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో జైలులో ఉన్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశ వ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్ పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్ పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇంతకంటే దారుణం ఉండబోదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాట తీయాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టుఉల ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి రాజకీయ అవినీతిని చర్చించేందుకు ఎజెండాగా తయారు చేయాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. లేకుంటే తిండికి, గుడ్డకు కూడా గతిలేని వాడు గద్దె నెక్కడం..వందలు, వేల కోట్లకు అధిపతిగా మారడం చూస్తున్నాం. మోడీ హయాంలో కూడా సిబిఐ, ఇడి దాడులు జరుగుతున్నా అవన్నీ రాజకీయ కక్ష సాధింపు చర్యలుగానే ఉంటున్నాయి. ఎక్కడా ఒక్క కేసులో శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు. రాజకీయ అవినీతిని అంతమొందించేలా చట్టాలు బలోపేతం చేసే లోక్‌పాల్ వ్యవస్థకు శ్రీకారం చుట్టే సాహసం చేయాలి. అందుకు ప్రజలు నిరంతరంగా నిలదీస్తూ పోవాలి. అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని ప్రజలే ప్రారంభించాలి.

## కాంగ్రెస్ పాలనలో ఢిల్లీ యాత్రలు తప్పవు

**మరోమారు ఢిల్లీకి వెలుతున్న సిఎం రేవంత్**

**మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్‌లో ఊహాగానాలు**



హైదరాబాద్:

కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఢల్లీకి పర్యటనలు తప్పవు. ప్రతి చిన్న విషయానికి పదేపదే యాత్రలు చేయాల్సిందే. తెలంగాణలో అధికారం లోకి వచ్చిన తరవాత ఇప్పటికే పలుమార్లు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు ఢల్లీ యాత్రలు చేశారు. పదినెలల్లో పలుమార్లు తిరిగిన తరవాత పిసిసి చీఫ్ పదవిని ఖరారు చేసింది. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఈ విషయంలో మాత్రం ఫ్యడల్ విధానం లోనే సాగుతున్నారు. సిఎంలు సామంత రాజుల్లా ఢల్లీ చుట్టు చక్కర్లు కొట్టాల్సి వస్తోంది. సిఎంగా రేవంత్ రెడ్డికి కూడా ఇది తప్పడం లేదు. ఇకపోతే తాజాగా మరోమారు సిఎం ఢల్లీకి వెలుతున్నారు. తెలంగాణ రాజకీయ వర్గాలు ఎప్పుడెప్పుడూ అని ఎదురుచూస్తున్న కేబినెట్ విస్తరణ త్వరలోనే జరగబోతోందనే సంకేతాల నేపథ్యంలో ఆయన ఢల్లీ పర్యటనకు ప్రాధాన్యం ఉండనుంది. త్వరలోనే ఈ పక్రియ షురూ కానుందని అంటున్నారు. ఈ మేరకు ముహూర్తం ఖరారైందనే సందేహాలకు ఔననే సమాధానం వస్తోంది.

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్న నేపథ్యంలో ఈ ఊహాగానాలు మరింత జోరందుకున్నాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కసరత్తు మొదలైందనే చర్చ జోరుగా నడుస్తోంది. గురువారం సాయంత్రం కాంగ్రెస్ అధిష్టానంలో రేవంత్ రెడ్డి చర్చలు జరుపుతారని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. నామినేటెడ్, ఎమ్మెల్సీ స్థానాల భర్తీ, పీసీసీ చీఫ్ నియామకం పూర్తవ్వడంతో ప్రస్తుతం అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణపైనే పడిరది. డిసెంబర్ 7న సీఎం రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో 6 కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. హోం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్‌తో పాటు పలు కీలక శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. కాగా కేబినెట్‌లో చోటు కోసం పలువురు సీనియర్ల ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్ నియామకం అయ్యాక ఆయనను కేబినేట్‌లోకి తీసుకుంటారని అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది కీలక పాత్ర. ఆయన లేకుండా ఉద్యమాన్ని చూడలేం. అందుకే తొలి ప్రాధాన్యం ఆయనకే ఉంటుందని అంటున్నారు. అలాగే ఆయనకు కీలకమైన విద్యారంగాన్ని కేటాయించే అవకాశం ఉంది. కోదండరామ్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి కూడా స్పష్టత ఉంది.

ఇక రేసులో ఉన్న నేతల విషయానికి వస్తే ఆదిలాబాద్ నుంచి గడ్ వివేక డెం బ్రదర్స్, మంచిర్యాల నుంచి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ అమాత్య పదవులను ఆశిస్తున్నారు. మరి వీరిలో ఎవరిని పదవులు వరించనున్నాయన్నది చూడాలి. అనూహ్యంగా ఇంకెవరైనా రేసులోకి వచ్చి పదవులు దక్కించుకుంటారాఅనేది చూడాల్సి ఉంది. పార్టీ మారిన వారికి ఛాన్స్ ఉంటుందా అన్నది కూడా ఆసక్తిగా మారింది. ఇప్పటికే పదిమంది వరకు చేరారు. మరికొందరు చేరుతారన్న ప్రచారం ఉంది. మరోవైపు ఢల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో గురువారం భేటీ కానున్నారు. వరద నష్టం అంచనా విరాలు చెప్పి కేంద్ర సాయం కోరనున్నారు. అలాగే అనేక అంశాలపై కేంద్ర మంత్రులను కూడా కలిసే అవకాశం ఉంది. అపాయింట్‌మెంట్ దొరికితే ప్రధానిని కలిసి వరద నష్టం సాయంపై చర్చించాలని సిఎం రేవంత్ అనుకుంటున్నారు.

## ప్రాణాంతకరంగా మారిన వీధి కుక్కల దాడులు



ఉభయ తెలుగు రాష్ట్రాలలో కుక్కలు హల్‌చల్ చేస్తున్నాయి.ఎక్కడ చూసిన కుక్కలే దర్శనం ఇస్తున్నాయి.

భారతదేశంలో (డేంజర్ బెల్స్ ) ప్రమాద ఘంటికలు మ్రోగిస్తున్న రేబిస్ మరణాలు ఈ మధ్యకాలంలో కమ్యూనిటీ సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వే ప్రకారం మన భారతదేశ వ్యాప్తంగా 83 శాతం మంది ప్రజలకు నిత్యం వీధి, పెంపుడు శునకాల దాడి ముప్పు పొంచి ఉండటం నిజంగా అత్యంత ఆందోళనకరమైన విషయం. అంతేకాదు ప్రపంచ వ్యాప్తంగా రేబిస్ మరణాల్లో 36 శాతం మన భారతదేశం నుంచే ఉంటుండటం ఎంతైన ఆలోచించాల్సిన విషయం. ఒక్క భారతదేశ వ్యాప్తంగానే ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2019 నవంబర్ నుంచి 2022 వరకు దాదాపు 1.60 కోట్ల వీధి కుక్క కాటు కేసులు నమోదు అయ్యాయి అంటే పరిస్థితి ఏ స్థాయిలో అత్యంత జఠిలంగా మారిందో మనం ఇట్టే ఊహించవచ్చు. ఇక రాష్ట్రాల వ్యాప్తంగా చూస్తే గతేడాది మహారాష్ట్ర లో అత్యధికంగా 3,46,318 శునకాల దాడుల కేసులు, ఆ తర్వాత తమిళనాడు లో 3,30,264, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1,69,378, ఉత్తరాఖండ్ లో 1,62,422, కర్ణాటక లో 1,46,094, గుజరాత్ లో 1,44,855, బీహార్ లో 1,18,354 కేసులు వచ్చాయి అంటే భారతదేశంలో ఈ వీధికుక్కల దాడులు ఎంతలా అసాధారణ స్థాయిలో శృతిమించి పోయి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయో అనే చేదు వాస్తవం చాలా ఖచ్చితమైన గణాంకాల ద్వారా మన కళ్ళ ముందు ప్రత్యక్షంగా సాక్షాత్కరిస్తున్నది. అంతేకాదు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ ) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఈ వీధికుక్కల కాటుల వల్ల ఏటా 18 వేల నుంచి 20 వేల మరణాలు సంభవిస్తుండటం,30 నుంచి 60 శాతం మృతుల్లో 15 ఏళ్ల లోపు అభం శుభం తెలియని చిన్నారులు ఎక్కువగా ఉంటుండటం మానవత్వం వున్న ప్రతి ఒక్కరి హృదయాలను తీవ్రంగా కలిచివేసే విషయం. అదేవిధంగా యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్ – 2001 ప్రకారం ఈ వీధి కుక్కల జనాభాను తగ్గించడానికి వాటికి స్టెరిలైజేషన్ టీకాలు వేయాల్సి ఉంటుంది. అయితే చాలా రాష్ట్రాల్లో నిధుల కొరతతో వీటికి టీకాలు వేయడంలో విఫలం అవుతుండటం ప్రజల పాలిట శాపంగా మారి, ఈ వీధి కుక్కల దాడులు వల్ల ప్రజల అమూల్యమైన ప్రాణాలకు ఏ మాత్రం గ్యారంటీ లేకుండా పోవడం ఎంతైనా కడు శోచనీయమైన విషయం.ఏదిఏమైన ఇప్పటికయినా మించిపోయింది లేదు ఈ వీధి కుక్కల కాటు నుంచి మన భారతదేశ ప్రజానీకానికి విముక్తి కలిగించాలంటే మాత్రం తక్షణమే మన కేంద్రప్రభుత్వం వారు యుద్ధప్రతిపదికన దానికి సంబందించిన శాఖ వారికి ఈ వీధి కుక్కల దాడులను అరికట్టే చర్యలకు పునుకునేలా సిఫారసు చేయకపోతే మాత్రం భారతదేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది వేలాది మంది విలువైన ప్రాణాలు ఈ వీధి కుక్కలకాటు వల్ల అనంత వాయువుల్లో కలిసి పోయే దయనీయ పరిస్థితులు మన కనుచూపు మేరలో కనపడుతున్నాయి. ఏమైనా ఇలాంటి భయాందోళనకర పరిస్థితుల నుంచి ఈ భారతదేశ ప్రజానీకాన్ని బయట పడేయాలంటే మాత్రం కేంద్రప్రభుత్వం వారు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించి ఈ వీధికుక్కలకాటు నుంచి మన భారతదేశ ప్రజానీకాన్ని కాపాడే గురుతర భాధ్యతను సక్రమంగా నిర్వర్తించి తీరాల్సిన పరిస్థితి వుంది. పల్లె పట్టణం నగరం అని తేడా లేకుండా రోడ్ల మీద గుంపులు గుంపులుగా తిరిగి కుక్కలు హల్‌చల్ చేస్తున్నాయి.ప్రతీ రోజూ వేలాది మంది ఇవి అడ్డు రావడం వల్ల ప్రమాదాలకు గురి అయి మరణించడం,క్షతగాత్రులు కావడం జరుగు తుంది. వీధి కుక్కల దాడుల విషయంలో తస్మాత్ జాగ్రత్త. ఏ మాత్రం మనము ఆదమరచిన అప్రమత్తంగా లేకపోయిన ఈ వీధికుక్కల కాటు వల్ల మన ప్రాణాలు గాలిలో దీపంలా మారడం తథ్యం. సో..జాగ్రత్త.

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా.9848445134.**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

## పదునెక్కుతున్న హైడ్రా కోరలు

**ఇక తదుపరి మూసీ ఆక్రమణలపై దృష్టి**


హైదరాబాద్:

రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. ఈ వారాంతంలో మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి.అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు ఇచ్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారు.

**(ఆధ్యాత్మిక చింతన)**

## ఈజీవితం బుద్బుతప్రాయం

మానవ జన్మ ఎక్కువ కాలం ఉండదు. ఈజీవితం బుద్భుతప్రాయం. ఇలాంటి జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలి. ఆదర్శంగా జీవితం గడపాలి. ఉన్న కాలాన్ని సక్రమంగా వాడుకోవాలి. 'దుర్లభో మానుషోదేహః' శరీరం లభించడమే చాలా కష్టం, 'దేహినాం క్షణ భంగురః' లభించినది ఒక క్షణమంత కూడా ఉండదు. 'మిన్నిన్ నిలయిల మన్ను ఇఙాక్కైగళ్' అని చెబుతారు నమ్మాళ్వార్. ఇది మెరుపు కంటే కూడా ప్రమాదకరమైనది. మెరుపు ఎట్లా ఐతే పోయేదో, ఆ వెలుతురును పట్టించుకోం, అట్లానే శరీరం పోయేది అని తెలిసి కూడా దానికోసం ఎన్ని తప్పుడు పనులు చేస్తున్నారే! పోయేదే అయినా ఇది పోయేది అని అనుకోనివ్వటం లేదు. కేవలం శరీరంకోసం బ్రతుకుతున్నాం అంటే ఇది ఎంత ప్రమాదమైనదో గుర్తించాలి. తెలియని శత్రువువంటిది అని చెబుతాడు నమ్మాళ్వార్. మెరుపు పోతుందని తెలుసు మనం వాడుకోం, అందుకే ఆ మెరుపే నయం. ఇట్లాంటి స్థితిలో మనం ఎన్నో జన్మలలో ఒకసారి మనిషి అయినప్పుడు దైవాన్ని గురించి ఆలోచించి, ఆ జ్ఞానాన్ని ఇచ్చే మహానుభావులని విశ్వసించి వారికి తగినట్లు బ్రతికగలిగితే, అట్లాంటి జన్మ కోటికి ఒకటైనా ఉంటుందో లేదో అని చెప్పవచ్చు. 'తత్రాపి దుర్లభం మన్యే వైకుంఠ ప్రియదర్శనం' మానవ జన్మలభించడమే గొప్ప అంటే, అట్లాంటి మానవ జన్మలో దైవాన్ని గుర్తించి బ్రతకడం, వైకుంఠ ప్రియులైన వారి దర్శనం లభించడం, వారి అభిమానం పొందటం ఎంత కష్టమో అనేది ఋషివాక్కు!! పరాశర మహర్షి వంటి వారికే అట్లా అనిపిస్తే ఇక మన గురించి ఆలోచించాలి. ఇవన్నీ మనిషికి చెప్పాల్సొచ్చింది, అది చెప్పడానికే రామావతారం. పురాణాలు, ఇతిహాసాలు అన్నీ మానవుడు సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడేవే.



## వినాయక నిమజ్జనానికి ఏర్పాట్ల పరిశీలన



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**
వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లను నర్సాపూర్ మున్సిపల్ ఛైర్మన్ శ్రీ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ పరిశీలించారు. మెదక్ జిల్లా నర్సాపూర్ర పాలక సంఘం కార్యాలయం నందు గణేష్ నిమజ్జనాల ఏర్పాటుపై పురపాలిక అధికారులు, సిబ్బందిచే సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ ఛైర్మన్ వినాయక విగ్రహముల నిమజ్జనము నిమిత్తము రాయారావు చెరువు వద్ద బారికేడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లు, క్రేన్, మంచినీరు, ఇతర అత్యవసర ఏర్పాట్లు చేయుటకు గాను, సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా తగు ఆదేశములు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ వి. మధుసూదన్ గారు, కౌన్సిలర్ శ్రీ పంబల రామచందర్, నాయకులు శ్రీ వంటెద్దు బాల్ రెడ్డి, చెలిమిటి నాగేష్, పంబళ్ల బిక్షపతి, పురపాలిక వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టెంపుల్ స్ట్రీట్‌లో వినాయక మండపాన్ని సందర్శించిన కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలో, టెంపుల్ స్ట్రీట్ యూత్ అసోసియేషన్ వారు నెలకొల్పిన వినాయక మండపంను రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక మండపనిర్వాహకులు ఏర్పాటు చసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి హాజరైన భక్తులకు స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ స్ట్రీట్ అసోసియేషన్ సభ్యులు ఉత్తేజ్,సోను,సునీల్ పాండే,సూరి,సుమో తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ రాయల్ డిగ్రీ కళాశాలలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల మట్టి ప్రతిమలను తయారు చేసిన విఘ్న నాయకులను పూజించి నిమజ్జనం చేశారు. కళాశాలలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని చేతిలో పెట్టిన లడ్డూను వేలం వేయగా రూపాయలు 18 వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరిస్తూ వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు జి.రమేష్ బాబు, ఎన్. వెంకట్ రెడ్డి, సి.హెచ్ గోవిందరెడ్డి కె. రామకృష్ణ , ఎన్. నల్లా జై శంకర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ మేనకా పాటిల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

### కోఠి మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు ప్రకటనపై రజక సంఘాలు హర్షం

**జవహర్ నగర్ సెప్టెంబర్ 11: నినాదం న్యూస్,**
చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠి మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు ఆమె మనవరాలు శ్వేత ను మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమిస్తున్నట్టు వెల్లడించారు. ఈ శుభ సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రజక చైతన్య కో-ఆపరేటివ్ సొసైటీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు మైలారం జనార్ధన్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.... తెలంగాణలో భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం తెగువను స్ఫూర్తినిచ్చిన మహిళ చాకలి ఐలమ్మని అన్నారు. అలాంటి పోరాట శీలి ఐలమ్మ పేరును మహిళా విశ్వవిద్యాలయానికి ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జవహర్ నగర్ రజక సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,కార్పొరేటర్లు బల్లి రోజా శ్రీనివాస్, కుతాడి సాయికుమార్, బింగి లావణ్య సతీష్ గౌడ్, నాయకులు కల్లేపల్లి సదానంద్,కె.రాజు యాదవ్ ,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, కొత్తకొండ వేణు, మాట్లా శ్రీనివాస్,రజక చైతన్య కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు యాదగిరి,వెంకటేష్, అశోక్,సాయి కుమార్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబ రాజ్ కుమార్,బాలాజినగర్ రజక సంఘం అధ్యక్షులు నర్సింలు, ఎల్లయ్య, నాయకులు బుజ్జి, రాజు యాదవ్, యాదగిరి యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# చిరకాల స్వప్నం నెరవేరిన వేళ

- మెదక్ వైద్య కళాశాల మంజూరుకు అనుమతులు రావడం శుభ పరిణామం
- శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు
- కేక్ కట్ చేసి సంబాలు
- శాశ్వత మెడికల్ కాలేజీ భవన నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ రాహుల్‌తో కలిసి పరిశీలన





**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**
మెదక్ మెడికల్ కలశాల మంజూరి సందర్భంగా బుధవారం నాడు పీళ్ళికొటాలలో ఉన్న తాత్కాలిక మెడికల్ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పరిశీలించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం పక్కన నిర్మించనున్న శాశ్వత మెడికల్ కాలేజీ భవన నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ రాహుల్‌తో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏ బ్లాక్, సి బ్లాక్ భావనాలను, సమకూర్చిన, ఫర్నిచర్, పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలోనే మెడికల్ కాలేజీ మంజూరు అయిందన్నారు. జిల్లా ప్రజల ఆకాంక్ష నెరవేరిన వేళ వైద్య విద్యకు న్యాయం చేసిన వేళ జిల్లాలో యువత ఇంజనీర్లుగా డాక్టర్లుగా ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్లుగా తయారయ్యే వేల ఎన్నో అవాంతరాల తర్వాత ఎట్టకేలకు మెదక్ మెడికల్ కాలేజ్ మంజూరి చేసినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు జిల్లా కలెక్టర్ కు, అధికారులకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగ్ కళాశాల,మెడికల్ కళాశాల ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. జిల్లా అభివృద్ధికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం పీళ్ళికొటాలలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మెడికల్ కళాశాల భూమిని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ పరిశీలించి భవన నిర్మాణాలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా పునర్విభజనలో భాగంగా మెదక్ ప్రత్యేక జిల్లా అయినా కూడా అంత అభివృద్ధి చెందలేదని జిల్లా అభివృద్ధిలో విద్యా ,వైద్యం సౌకర్యాలు మెరుగు ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు వైద్య కళాశాల మంజూరు కావడం దీని వెనక విశేష కృషి చేసిన జిల్లా మంత్రివర్యులు, శాసనసభ్యులు, హెల్త్ సెక్రెటరీ , ధన్యవాదాలు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యాధికారులు ఉండడం స్థానికంగా ఉండి పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని వైద్య కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న మెడికల్ యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. అంతకుముందు మెదక్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు రాందాస్ చౌరస్తాలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శివ దయాల్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ వార్డ్ కౌన్సిలర్లు, వివిధ ప్రభుత్వ అధికారులు , మెడికల్ కళాశాల సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### కలెక్టర్ శశాంక



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11(నినాదం న్యూస్) :**
ఇంటింటి సర్వేకు తోడ్పాటును అందిస్తూ ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ శశాంక కోరారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 18 తేదీ వరకు ప్రీ రివిజన్ ఆక్టివిటీస్ నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి అక్టోబర్ 29న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. దానిని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల పేర్లను జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. ఎస్ఎస్ఆర్ - 2025లో భాగంగా బీ.ఎల్.ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి కుటుంబ సభ్యుల పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఇంటింటి సర్వేకు తోడ్పాటును అందిస్తూ ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. జనవరి 6న తుది ఓటరు జాబితాను పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరం ఉన్న చోట పోలింగ్ కేంద్రాలను విభజించడం, కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాంటి పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తే, వాటి వివరాలను తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీలన్నీ పోలింగ్ బూత్ ల వారీగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించడం, ఓటరు జాబితాలో పేర్లు తొలగించిన వాటి విషయంలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలన చేస్తామని, డూప్లికేషన్ లు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నాగార్జున, కాంగ్రెస్ నుండి గౌరిగే హరికృష్ణ, నెట్టు ధనుంజయ, బిఆర్ఎస్ నుండి జగదీష్, ఎమ్ఐఎమ్ నుండి మహ్మద్ తాహెర్, సిపిఎం నుండి పగడాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం జరగాలి

### జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 నినాదం న్యూస్:**
ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం జరగాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం నాడు తాండూర్ పట్టణం లోని వినాయకుల నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి బందోబస్తులో పాల్గొనే పోలీస్ అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, వికారాబాద్, పరిగి, తాండూర్, డీటీసీ, ఏఆర్ డిఎస్పి అధికారులు,11 మంది ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు, 12 మంది సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు, ఇతర అధికారులు( ఏ ఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్ లు, పోలీస్ కానిస్టేబుల్ లు, హెూం గార్డ్స్ అధికారులు )281 మంది మొత్తం 310 మంది అధికారులు ఇట్టి బందోబస్తులో పాల్గొనడం జరుగుతుందని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు.

# కెజిబివిని అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి

### తరగతి గదిలో విద్యార్థినుల పాఠాలు బోధించి సామర్థ్యాలు పరీక్షించిన కలెక్టర్



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్ )**
పాపన్నపేట కస్తూరిబా గాంధీ విద్యాలయం అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కస్తూరిబా విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పాపన్నపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్. ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో గదులను, స్టాక్ రూమ్ ను, వంటలను కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా కలెక్టర్ పాఠాలు బోధించి విద్యార్థినుల సామర్థ్యాలను విద్యా బోధన, పరిశీలించారు సంతృప్తి వ్యక్తం చేశారు . విద్యాలయ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయ మరింత బలోపేతం చేస్తుందని విద్యార్థినులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ రక్షిత మంచినీరు అందించాలన్నారు. సకాలంలో సిలబస్‌ను పూర్తిచేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. టాయిలెట్స్‌ను పరిశీలించి వర్షా కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నాణ్యమైన మెనూ అందించాల న్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, జ్వరమే కదా అని అశ్రద్ధ తగదు అన్నారు. రక్త నమూనాలను అందజేసి పరీక్షలు తెప్పించుకోవాలని అందుకు తగినట్లుగా వైద్యం పొందాలన్నారు. డాక్టర్లు ప్రతి పేషంట్‌కు కె షీట్ ను తప్పనిసరిగా నిర్వహించాల న్నారు. సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ వైద్యం అందించాలని,ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. వార్డు ను సందర్శించి పేషంట్ లతో మాట్లాడారు. అధికారులు గ్రామాలలో పర్యటిస్తున్నారని పారిశుధ్యం మెరుగు కు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### - ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**
కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం రామాయంపేట మండలంకు సంబందించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. రామాయంపేట మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల మైదానం లో క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల మైదానంలో జరుగుతున్న పోటీలలో పోటీ పడుతున్న విద్యార్థులకు కరచలనం చేశారు. అనంతరం కొనాపూర్ గ్రామం, డి ధర్మారం గ్రామంలో ఎస్సి కమ్యూనిటీ హాల్ ఎస్సి కార్పొరేషన్ ద్వారా ఉచితంగా కుట్టు మిషన్ కేంద్రాని ప్రారంభించి, మహిళలకు పుస్తకాలు, ఆఫ్రాన్ ను అందజేశారు. అనంతరం అక్కడ మహిళలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి సన్మానం



**శేరిలింగంపల్లి జోన్ ( నినాదం ) న్యూస్**
హఫీజ్పేట్ ప్రకాష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకింది పవన గౌడ్ గౌరవ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పిఎసి చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడంతో బుధవారం నాడు వారిని సత్కరించారు. హఫీజ్పేట్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ బాలింగ్ గౌతం గౌడ్, బాలింగ్ రమేష్ గౌడ్, బెనర్జీ, నర్సయ్య, రాజారాం, సింహాచలం,బాస్కర్,ఆంజనెలు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద అన్నదానం

### - కార్యక్రమం ప్రారంభించిన కార్పొరేటర్ రావుల



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లోని కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను గాజుల రామారావు డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించి భక్తులకు స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల్లోని మండపాల నిర్వాహకులు, పార్టీ ముఖ్య నేతలు, అభిమానులు పాల్గొన్నారు.


## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**కోహెడ, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):**
కోహెడ మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ సురేఖ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, పార్టీ నాయకులు, బందెల బాలకిషన్, వేల్పుల వెంకటస్వామి, భీమ్రెడ్డి తిరుపతిరెడ్డి, దూలం శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, ఆర్ఐ సురేందర్, సీనియర్ అసిస్టెంట్ రాములు, కంప్యూటర్ ఆపరేటర్ బాలకృష్ణ కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

### - డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**
సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌కు చెందిన ఎస్.సుధ భర్త ఎస్. ఈశ్వర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో ఖరీదైన వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు చికిత్స నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 1 లక్ష రూపాయల ఎల్.ఓ. సి. ని మంజూరు చేయించి బుధ వారం కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రాన్ని ధనరాజు యాదవ్, రంగరాయ ప్రసాద్‌లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిజాంపేట బి.ఆర్.ఎస్ పార్టీ కార్య నిర్వా హక కార్యదర్శి సాంబ శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## అభయాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**కొడంగల్ సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**
వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగ ఐదవ రోజు బొంరాస్ పేట్ మండల కేంద్రంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్టించిన వినాయకునికి కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా ఆ స్వామీ ఆశీస్సులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జరిగిన అన్నదాన వితరణ కార్యక్రమంలో గ్రామస్థులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు లతో భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జోషి సత్యనారాయణ, కారేగారి శ్రీనివాస్ గౌడ్ , కారేగారి శ్రావణ్ గౌడ్,మోత్కూరు రాజ్, బోయిని రవికుమార్, తలారి కాశీ, గడ్డలి కృష్ణ, పుట్టి నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## అష్టగణపతితో అష్టైశ్వర్యాలు

**- కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,పింగళి నరేష్**




**ఇల్లందు,సెప్టెంబర్11(నినాదం న్యూస్):**
అష్టగణపతితో అష్టైశ్వర్యాలు ఉంటాయని కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,పింగళి నరేష్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు ఎన్జీఓఎస్ కాలనీలో వాయిసేనా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అష్ట వినాయక మండపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించి మాట్లాడుతూ..ఎన్నో సంవత్సరాలుగా కాలనీలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల వేదిక విషయంలో కొందరు నాయకులు ఆ స్థలం మాదే అంటూ వివాదం చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో కాంగ్రెస్ నాయకులు పింగళి నరేష్ సహకారంతో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రులను జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులు జిఆర్ బాబు,సుబ్బారావు, శబరీష్, నవతేజ, శ్రీహర్ష, మనోజ్, మాధవ్, కిరణ్, సతిష్, వరుణ్, విక్కీ, అవినాష్, సాయి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి చేతుల మీదుగా బిజెపి సభ్యత్వం తీసుకున్న కొప్పుల రాజశేఖర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11 నినాదం న్యూస్**




వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి చేతుల మీదుగా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ బిజెపి పార్టీలో చేరిన తర్వాత మొదటిసారిగా బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖండ భారత్ కళ సహకారం కావాలన్నా, భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు సంతోషంగా బ్రతకాలన్న, భారతదేశ భావితరాలు నూతన ఆవిష్కరణలతో ప్రపంచానికి మార్గదర్శకంగా నిలవాలనే ఉన్నతమైన ఆశయాలతో దేశం కోసం ప్రతిక్షణం పనిచేసే భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడంతో మరింత దేశ సేవలో భాగస్వామినయ్యే అదృష్టం వరించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఎంఆర్ఓను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**శంషాబాద్ సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**



శంషాబాద్ మండల ఎంఆర్ఓ కె రవీందర్ దత్తును శంషాబాద్ మండల మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ భర్త శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు, డి,సి,సి,బి డైరెక్టర్ బూర్కుంట సతీష్, ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేందర్, బిక్యా నాయక్, డి రాజు, శేఖర్, శశికాంత్, రాములు, జగ్గయ్య, జనార్దన్, రాజు నాయక్, రాము నాయక్, గిరి, రమేష్ గౌడ్, మల్లేష్, చరణ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ వరసిద్ధి వినాయక చవితి మండపం వద్ద అన్నదానం

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 11 నినాదం న్యూస్**



శ్రీ వరసిద్ధి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని మర్కోడు రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద భక్తులు పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదా లు స్వీకరించారు. తదనంతరం విగ్రహ దాతలు వెలిశాల రామ్మూర్తి-పద్మావతి, వెలిశాల కార్తీక్-ప్రియాంక దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు తాళ్లపల్లి రామ్మూర్తి,అనుమోల వెంకటేశ్వరరావు, బూర్ల రాంబాబు, రణం నారాయణ, అనుమోల వెంకటేశ్వర్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రణం మల్లికార్జున్, తాళ్లపల్లి రవి కుమార్, మన్యం సుబ్బారావు, కాసబోయిన వెంకటేశ్వర్లు, కొంపెల్లి సాంబయ్య, శేఖర్, సాగర్, అన్వేష్, వేణు, యాకన్న,శరత్, రాము, రాకేశ్, అజిత్, కళ్యాణ్, అనిల్, సాయి, సతీష్, నాగేష్, సంజయ్ భక్తులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి

**- యువజన నాయకుడు,మద్దెల శ్రీనివాస్**

**చేవెళ్ల సెప్టెంబర్ 11( నినాదం న్యూస్ ):**
హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని చేవెళ్ల కాంగ్రెస్ యువజన నాయకుడు మద్దెల శ్రీనివాస్ అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నినాదం న్యూస్ పాత్రికేయులతో మాట్లాడారు. పార్టీలు మారడం అనేది సంస్కృతి టిఆర్ఎస్ పార్టీ నుంచి పుట్టింది 2014లో కాంగ్రెస్ పార్టీ గుర్తు మీద గెలిచిన ఎమ్మెల్యేలను మీ పార్టీలో కలుపుకున్నప్పుడు ఇక్కడ పోయింది అగ్రహారం వ్యక్తం చేశారు. 'కెసిఆర్ కేటీఆర్ హరీశ్వరరావు చెప్పే నీతులకు అప్పుడే ఏమైంది 2019లో తీసుకున్నప్పుడు ఏమైంది మీరు చేస్తే సంసారం ఇతరులు చేస్తే విభచారము పాడే కౌశిక్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి ఎమ్మెల్యే అయిన నువ్వు ఒక్క సూసైడ్ స్టార్ వి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని మోసం చేసింది నువ్వు. ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది నీకు కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు పార్టీ మారిన వ్యక్తివి నువ్వు నువ్వా నీతులు చెప్పేది నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి' అని మండి పడ్డారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 11(నినాదం న్యూస్ )**
చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని హైదరాబాదులో వారి నివాసంలో కలిసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సమస్యలని పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసిన వారిలో గంగాపురం వెంకటేష్, పిసాటి శ్రీకాంత్, నందగిరి శ్యామ్, నందగిరి పరమేష్, భీమిడి మల్లారెడ్డి, నూకల యాదయ్య, నందగిరి సురేష్, పల్లె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని విమర్శించడం తగదు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి**



**కోదాడ(రూరల్), సెప్టెంబర్ 11(నినాదం న్యూస్):**
వరద బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో రెండు గ్రామాలు తొగర్రాయి కూచిపూడి గ్రామాలలో వరద ఉధృతి బాగా ఉంది అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 1100 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది అన్నారు. రెండు గ్రామాలలో 20 ఇండ్లు కూలిపోయాయి అని వాటిలో ఐదు ఇండ్లు పూర్తిగా కూలిపోయాయి అని, పూర్తిగా కూలిపోయిన ఇండ్లకు లక్ష 30 వేల రూపాయలు నగదు, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు ఎనిమిది వేల రపాయల వరకు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. మండలంలో 900 నుండి 1000 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి అని 83 ట్రాన్స్ఫార్మర్లు కొట్టుకుపోయాయి అని అన్నారు. గ్రామాలలో వంతెనలు, పశువులు, వాహనాలు కొట్టుకొని పోయాయి అన్నారు. ఇంత వరదలు కూడా విద్యుత్ అధికారులు 24 గంటల్లో గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు అని అన్నారు. పశువులు వరదలు కొట్టకపోతే ఒక్కో పసుపు కు 50 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వం కూడా నష్టపరిహారం అందించి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఈ నియోజకవర్గానికి తీసుకురాలేని అన్ని నిధులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హయాంలో ఈ ఎనిమిది నెలల కాలంలో అంతకన్నా ఎక్కువ నిధులు తీసుకువచ్చారని అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. అనంతరం కాపుగల్లు పిఏసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం మాట్లాడుతూ పనిచేయనీ వారు ఎక్కువగా మాట్లాడతారని ఇది పనిచేసే ప్రభుత్వమని కితాబ్ ఇచ్చారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రెండు నియోజకవర్గాలను ఎంతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అనంతరం భాషబోయిన భాస్కర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నియోజకవర్గంలో కాన్వాయ్ చప్పుళ్ళు తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని విమర్శించడం తగదు అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఈర్ల సీతారామరెడ్డి, తొగర్రాయి దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, భాషబోయిన భాస్కర్, వెంకటాచారి, ఈర్ల నర్సిరెడ్డి, బెంజిమెన్, నవరత్నం రెడ్డి, శరభయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పులిరాజారావు, లతీఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రేమ మిగిల్చిన విషాదం..

- పరువు కోసం ఆత్మహత్య
- మద్యం మత్తులో అత్యాచారం
- అక్రమ సంబంధం రెండు కుటుంబాల్లో విషాదం





**మణుగూరు సెప్టెంబర్ 11( నినాదం న్యూస్) :**
రెండక్షరాల ప్రేమ రెండు కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చి ఊరు వాడని కదిలించినసంఘటన మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో పినపాక గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పినపాక గ్రామానికి చెందిన కోడి రెక్కల స్వప్న (35) ఆమెకు పెళ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త కోడి రెక్కల చంద్రం పనులు కోసం ఆ ఊరు ఈ ఊరు వెళ్తూ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తాడు. ఇదే గ్రామానికి చెందిన ఇంటిపక్క నే ఉంటున్న గణ గాని ప్రవీణ్(40) అనే యువకుడు కొంతకాలం నుంచి ఇద్దరి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తూ ఉండేదని గ్రామస్తులు తెలిపారు. వృత్తిపరంగా ప్రవీణ్ ఓ ప్రముఖ దినపత్రికలో విలేకరిగా పనిచేస్తూ ఉండేవాడు. సోమవారం సాయంత్రం ప్రవీణ్ మృతురాలు స్వప్నతో సెల్ ఫోన్ ద్వారా వేధింపులకు పాల్పడుతూ శారీరక సంబంధానికి ఒప్పు కోక పోవడంతో,మద్యం సేవించి స్వప్న ఇంటికి వచ్చి ఆమెను బలాత్కరించాడు. కూతురు స్వప్న కంటపడిందిపరిస్థితిని గమనించి అమ్మాయి కేకలు వేసుకుంటూ చుట్టుపక్క వారికి విషయాన్ని తెలియజేసింది. పరిస్థితిని గమనించిన స్వప్న జీవితం పై విరక్తి చెంది గడ్డి మందు సేవించి స్పృహ కోల్పోయింది. వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రి మణుగూరుకి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు హుటా హుటిన తరలించారు. చికిత్స పొందుతూ హైదరాబాద్ హాస్పటల్లో స్వప్న మృతి చెందింది. పరిస్థితిని గమనించిన నిందితుడు పరార్లో ఉన్నట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. జరిగిన సంఘటనపై రెండు కుటుంబాల్లో విషాదాన్ని ముంచేసింది. సంఘటనపై మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి విచారణ చేసి నిందితుడిపై అత్యాచారం ఎస్టి ఎస్సి ఎట్రాసిట్ కేసు నమోదు చేసి ఏడుల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు కి కేసు వివరాలు అందజేశారు.

## అత్యధికంగా బిజెపి సభ్యత్వం చేపించాలి

**కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**




**శేరిలింగంపల్లి సెప్టెంబరు 11 (నినాదం న్యూస్) ప్రతినిధి**
ప్రతీ ఒక్కరు ఓ ప్రజాప్రతినిదిగా మారి గ్రేటర్ హైదరాబాద్లోనే అత్యధికంగా బిజెపి సభ్యత్వం నమోదు చేపించాలని కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్ని అన్నారు. బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలో గల ఎస్ఆర్ కన్వెక్షన్లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన సంస్థాగత పర్వం బీజేపీ సభ్యత నమోదు కార్యక్రమంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీ బిజెపి పార్టీనేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన భాద్యత మీ అందరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోనీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, బూత్ కమిటీ ఇంచార్జిలు, బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రల ఇంచార్జిలు, డివిజన్ నాయకులు, బీజేవైఎం నాయకులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, ఎస్సీ మోర్చా నాయకులు, ఎస్టి మోర్చా నాయకులు, మైనారిటీ మోర్చా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## యువతతోనే దేశ భవిష్యత్తు

**ఎంపి ఈటెల రాజేందర్**



**చౌటుప్పల్ సెప్టెంబర్ 11(నినాదం న్యూస్)**
నేటి యువకులే రేపటి నాయకులనీ,యువతతోనే దేశం భవిష్యత్తు ఆధారపడిందనీ మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం 5వ రోజు గణపతి పూజ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ యూత్ అధ్యక్షులు అనగంటి విష్ణు కాంత్ యూత్ సభ్యులతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో క్రియాశీలకంగా పని చేస్తున్న సామాన్య కార్యకర్త గుండేపురం నరేష్ ను సన్మానించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, మండల పార్టీ నాయకులు, యూత్ సభ్యులు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## మినీ థియేటర్ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

**కాప్రా సెప్టెంబర్ 11: నినాదం న్యూస్**



డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బింజ్ ప్రో మినీ థియేటర్ నీ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వహకులు బబ్బీ, చందన్ కు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హెూసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుంతను తీశారు... పూడ్చటం మరిచారు...

**ప్రమాదకరంగా అనంతగిరి- అమీనాబాద్ ప్రధాన రహదారి...**

**కోదాడ(అనంతగిరి), సెప్టెంబర్ 11(నినాదం న్యూస్):**



అనంతగిరి మండల కేంద్రం నుండి అమీనాబాద్ కు వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. అమీనాబాద్ గ్రామముఖ ద్వారం వద్ద మిషన్ భగీరథ అధికారులు పైపులైన్ మరమ్మత్తుల కోసం తీసిన పెద్ద గుంత ను తీశారు. దీంతో ఆ గ్రామ ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే రహదారి గుండా అమీనాబాద్ మీదుగా త్రిపురవరం వల్లా వల్లపురం ఖమ్మం జిల్లా వరకు ప్రయాణం చేసే అవకాశం ఉండడంతో నిత్యం ఈ రహదారి రద్దీగా ఉంటుంది. పెద్ద పెద్ద వాహనాలు సైతం ఈ రహదారి గుండా ప్రయాణం కొనసాగుతుంది. ప్రైవేట్ పాఠశాల కు సంబంధించి బస్సులు కూడా రాకపోకలు కొనసాగిస్తాయి. గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షం వల్ల వరద పోటెత్తిన క్రమంలో ఈ గుంతలో పూర్తిగా నీరు చెరి ప్రమాదాలకు నెలవుగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే గుంతను పూడ్చి ప్రయాణికుల ప్రమాదాల బరిన పడకుండా కాపాడాలని కోరుతున్నారు.

**గుంత పూడ్చకపోవటంతో ప్రమాదకరంగా మారింది**

**- రామినేని పూర్ణచంద్రావు, బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల నాయకుడు.**

మరమ్మతులో భాగంగా అధికారులు గుంతను తీశారు. కానీ పది రోజులు గడుస్తున్న పూడ్చటం లేదు. దీంతో వాహనదారులకు గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ గుంత మూలమలుపు వద్ద ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

## సత్తుపల్లికి సోలార్ వెలుగులు

**సత్తుపల్లి, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**



సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సింగరేణి వారి సౌజన్యంతో అన్ని వార్డులలో సోలార్ లైట్ లను ఏర్పాటు చేస్తున్నామని సింగరేణి అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను, పంపు సెట్టు మోటార్లను, సోలార్ లైట్ లను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## పిఆర్టీయూ కోహెడ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా అన్నాడి మహేందర్ రెడ్డి**

**కోహెడ, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):**
ఉన్నత పాఠశాల కోహెడలో పిఆర్టీయూ కోహెడ మండల శాఖ సర్వసభ్య సమావేశం డి నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కాశబోయిన ఓదెలు కార్యదర్శి నివేదికను సమర్పించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అన్నాడి మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దర్శనాల నారాయణ,అసోషియేట్ అధ్యక్షులు కరివెద లింగారెడ్డి, మహిళ అసోసియేట్ అధ్యక్షులు పన్యాల లక్ష్మ,కార్యదర్శి నేదునూరి కనకయ్య, మహిళ కార్యదర్శి విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికార్లుగా వ్యవహరించిన మల్లారెడ్డి,నరసింహారెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంమానికి ముఖ్య అతిథిగా పిఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి ఎం.ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల సాధనకు ,317 బాధిత ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించుటకు,ఎస్జిటీ ఉపాధ్యాయులకు పిఎస్ హమ్ పోస్టులు ఇప్పించుటకు రాష్ట్రశాఖ కృషి చేస్తుందని తెలియజేశారు. జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పి.వెంకట్రాజం,రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు ఎస్ పద్మ,ఎం.సురేందర్ రెడ్డి,జగన్ జిల్లా బాధ్యులు ఏ.అనిత,బి. దామోదర్, వెంకన్న ,బాల్ రెడ్డి,కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో రేవ్ పార్టీ..

**పట్టుబడిన ఐటీ ఉద్యోగులు, ప్రముఖులు - గంజాయి స్వాధీనం**



**శేరిలింగంపల్లి సెప్టెంబరు 11 (నినాదం న్యూస్) ప్రతినిధి**
గచ్చిబౌలి ఐటీ కారిడార్ పరిధిలోని గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీ లో బర్త్ డే పార్టీ ముసుగులో నిర్వహించిన రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేశారు. ఐటీ కారిడార్ నడిబొడ్డున ఈ పార్టీ బయటపడడం తీవ్ర సంచలనంగా మారింది. పార్టీలో డ్రగ్స్, గంజాయి సేవించినట్లు తెలుస్తుంది. పలువురు ఐటీ ఉద్యోగులు, ప్రముఖులు పార్టీలో పాల్గొన్నట్లు సమాచారం. ప్రముఖుల్లో సినీ, వ్యాపార రంగాలకు చెందిన వారు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. బర్త్ డే పార్టీ మీద దాడి చేసిన పోలీసులు అందులో పాల్గొన్న వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు తెలుస్తుంది. పార్టీలో పాల్గొన్న వారి దగ్గర నుండి 40 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న పలువురుని పోలీసులు అరెస్టు చేసి నోటీసులు జారీ చేశారు.

## జల్లేరు వాగు దాటి సైతం వైద్య శిబిరం

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 11 నినాదం న్యూస్**
వాగులు వంకలు దాటుకుంటూ సైతం మండల పరిధిలోని మర్కోడు సబ్ సెంటర్ పరిధిలో గల కర్ణేగూడెం గ్రామంలో ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి రోగులకు వైద్య పరీక్షలు చేసి పాఠశాలలోని విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న రోగులకు రక్త పూతలు తీసి మందులు అందజేశారు. తదనంతరం సంఘమిత్ర సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, ఏఎన్ఎం సావిత్రి ,హెల్త్ అసిస్టెంట్ నరేష్, విశ్వ నాథం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





## కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి

**చింతపల్లి, సెప్టెంబరు 11(నినాదం న్యూస్)**



మండల కేంద్రానికి చెందిన కుంభం శ్రీనివాస్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు కు కృతజ్ఞతలు తెలిపారు.శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక పట్ల బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, ఎన్నంశేఖర్, కుకుడపు రామకృష్ణ ,గొడుగు శ్రీనివాస్, గజ్జ అభినవ్,తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కోదాడ తహసిల్దారుగా ఎండి వాజిద్ అలీ

**కోదాడ, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):**



కోదాడ మండల తాహసిల్దార్‌గా ఎండి వాజిద్ అలీ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సాయ గౌడ్ కలెక్టరేట్‌కు బదిలీ కావవంతో ఏర్పడ్డ ఖాళీలో సూర్యాపేట కలెక్టరేట్‌లో పనిచేస్తున్న వాజిద్ అలీ కోదాడకు నియామకపు ఉత్తర్వులు పొందారు. ఈ సందర్భంగా వాజిద్ అలీ మాట్లాడుతూ... అందరి సహకారంతో మండలంలో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ కు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు టై, బెల్ట్ పంపిణీ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 ( నినాదం న్యూస్)**



అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు వనం భద్రమ్మ కుమారుడు వనం లింగయ్య బుధవారం నూతనకల్ మండలం అలుగునూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి లో గ్రామ ప్రజలు పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని కొనియాడారు .ఈ కార్యక్రమంలో బంటు క్రాంతి కుమార్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోల శోభ, సిబ్బంది నాగేశ్వర రావు, సురేందర్ ,సరిత ,కమిటీ సభ్యులు మమత, కవిత, శ్రావణి, సమ్మక్క, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న వైద్య శిబిరాలు

**- ఆకస్మికంగా తనిఖీలు చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్**
**- ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలి**

**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 11(నినాదం న్యూస్ )**



మరిపెడ మండలంలోని ఆకేరు వాగు వరద ముంపుకు గురైన సీతారాం నాయక్ తండ,బాల్ని ధర్మారం, ఉల్లేపల్లి అలాగే డి.ఎస్.ఆర్ జెండాల తండ్ర గ్రామ పంచాయతీలోని బత్తుల తండాలో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో బుధవారం నాడు వైద్య శిబిరాలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న గ్రామాలను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నీరు తడిగా ఉండడంతో దోమలు ఈగలు నిల్వ ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది కావున పరిసరాల పరిశుభ్రతను పాటించి విష జ్వరాలు రాకుండా చూసుకోవాలన్నారు.ఆరోగ్యపరంగా ఇబ్బంది అనిపిస్తే తక్షణమే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,పల్లె దావఖానా సిబ్బంది అఖిల,ఝాన్సీ, సూపర్వైజర్లు సుదర్శన్,కృష్ణ ఆచార్యులు,ఏఎన్ఎం లు పద్మా,రోజా మని,తులసి,రాములమ్మ ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం గర్భిణుల నమోదు పూర్తి చేయాలి

**- జూమ్ మీట్‌లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 11(నినాదం):**



గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీల నమోదు వంద శాతం పూర్తి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశించారు. బుధవారం జిల్లాలోని పీహెచ్‌సీ వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 500 గ్రామాలకు గాను 445 గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులను కంప్లీట్ చేయాలని మెడికల్ క్యాంపుల నిర్వహణ అనంతరం గర్భిణీ స్త్రీల నమోదును వంద శాతం పూర్తి చేసి జిల్లా లక్ష్యం చేరుకోవాలన్నారు. వ్యాధినిరోధక కార్యక్రమ సమీక్షలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డ్యూలిస్ట్‌ను పోర్టల్ నమోదు చేయగా మిగిలి ఉన్న డ్యూలిస్టును త్వరగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ మీట్‌లో జిల్లాలోని పీహెచ్‌సీ వైద్యులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జయశంకర్ జిల్లా అధ్యక్షులుగా యండి గాలిఫ్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 నినాదం న్యూస్**



బీజేవైఎం భూపాల పల్లి జయశంకర్ జిల్లా అధ్యక్షునిగా యండి గాలిఫ్ నియమించినట్టుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేగొండ మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన గాలిఫ్ మొదటి నుండి ఏబీవీపీ, బీజేవైఎం, బిజెపిలో చురుగ్గా పనిచేస్తున్నారు. గాలిఫ్ పనితీరును గుర్తించిన బిజెపి ఆ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు తెలిపారు. యండి గాలిఫ్ విద్యార్థి స్థాయి నుంచి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో విద్యార్థి సమస్యలపై అనేక పోరాటాలు చేశారని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థిగా చురుకైన పాత్ర పోషించి తెలంగాణ సాధన కోసం విద్యార్థి పరిషత్ చేపట్టిన అనేక కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా యండి గాలిఫ్ మాట్లాడుతూ జిల్లా పార్టీ జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్ర నాయకులు సహకారంతో నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు భారతీయ జనతా పార్టీ తో అనుబంధంగా భూపాలపల్లి జయశంకర్ జిల్లాలో పెద్ద మొత్తంలో యువతను చేర్పించడంతోపాటు యువకుల సమస్యల పైన నిరుద్యోగ సమస్యల పైన యువతకు ఉపాధి కల్పించే ప్రతి విషయంలో ముందుండి కొట్లాడుతానని అన్నారు. తనమీద నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర నాయకులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి కి, నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేన్నంపల్లి పాపన్నకు, నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్ కు, చదువు రామచంద్రా రెడ్డి కు, కన్నం యుగదీశ్వర్ కి, పార్లమెంటరీ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావుకి, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డికి, జిల్లా నాయకులు దొంగల రాజేందర్ కి, రాష్ట్ర నాయకులు బట్టు రవి కి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొలసాని తిరుపతిరావు కి, రేగొండ మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి కి, గోరి కొత్తపల్లి మండల అధ్యక్షులు సురుగురి రాజేందర్ రెడ్డి కి, జిల్లా మండలా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పత్తికి విపత్తు...

**- పంటను ఆగం చేస్తున్న వర్షాలు**
**- నీరు నిలిచి ఎర్రబారుతున్న పత్తి మొక్కలు**
**- చేలలో పెరుగుతున్న కలుపు**
**- పరేషాన్‌లో పత్తి రైతులు**





**జయశంకర్ భూపాలపల్లి, బ్యూరో, సెప్టెంబర్ 11 (నినాదం):**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు పత్తి రైతును ఆగం చేస్తున్నాయి. గత రెండు రోజుల క్రితం వరకు కురిసిన బారీ వర్షాలు పత్తి పంటకు విపత్తు తెచ్చి పెట్టాయి. వానాకాలం వంటసాగు మొదలు పెట్టిన పత్తి రైతులకు ఆది నుంచే కష్టాలే ఎదురవుతున్నాయి. తొలకరి వర్షాలు కురవడంతో పత్తి విత్తనాలు విత్తగా అటు తర్వాత వరుణుడి కరుణ లేక విత్తనాలు మొలకెత్తేందుకు రైతులు నానా తంటాలు పడ్డారు. పత్తి మొక్కలు ఎదిగే సమయంలో భారీ వర్షాలు పత్తి రైతును కోలుకోకుండా చేస్తున్నాయి. గత వారం పది రోజులుగా కురుస్తున్న వర్షాలు పత్తి రైతులను పరేషాన్ చేస్తున్నాయి. వాతావరణంతో మార్పులు, బంగాళాఖాతంలో అల్పపీడనాల ప్రభావం వల్ల కురుస్తున్న భారీ వర్షాలు పత్తి రైతులకు భారీ నష్టం తెచ్చేలా కనిపిస్తున్నాయి. 50 రోజులపాటు కాపాడిన పత్తి మొక్కలు భారీ వర్షాల కారణంగా ఎర్రబారి పోతున్నాయి. తడి ఆరకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి చేనులో నీరు నిలిచి మొక్కలు చనిపోతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో పత్తి రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

**భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో 1.80 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు..**

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఈ వానాకాలంలో రైతులు సుమారు 1.80లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో పత్తి పంట సాగు చేసిన రైతుకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. సీజన్? ప్రారంభంలో వర్షాలు కురవక పత్తి విత్తనాలు మొలకెత్తకపో వడంతో స్ప్రే పంపులతో నీళ్లు పోసి మొక్కలను కాపాడుకున్నారు. అనేక కష్టాలతో మొకెత్తిన పత్తి మొక్కలు ప్రస్తుతం ఎడతెరపి కురుస్తున్న వర్షాలకు చనిపోతుంటే రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పత్తి చేలలో వర్షపు నీరు నిలవడం వల్ల మొక్కలు ఎదగడం లేదని, మొక్కలు నీటిలో ఉండి మురిగి పోతున్నాయి.

**పత్తిలో కలుపు బెడద..**

నిన్నా మొన్నటి వరకు కురిసిన అధిక వర్షాల కారణంగా పత్తి పంటలో కలుపు బెడద మొదలైంది. వర్షాలు కురుస్తున్న క్రమంలో పత్తిలో కలుపు అధికంగా పెరిగి మొక్క ఎదుగుదల నిలిచిపోయింది. అధిక వర్షాలకు చేలలో నీరు ఆగి తేమ ఆరకపోవడంతో గుంటుక, డౌర సాగకపోవడంతో పత్తి ఎదుగుదల ఆగిపోయింది. అంతేకాకుండా పత్తి మొక్కలు ఎర్రబారిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. వర్షాల కారణంగా కలుపు నివారించలేక పోతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కూలీల కొరతతో మరింత కష్టం..**

పంటల సాగు సమయంలో గ్రామాల్లో కూలీల కొరత అధికమైంది. సాగులో చాలా వరకు యంత్రాలతోనే పనులు చేసుకుంటున్న రైతులకు కలుపు తీయించేందుకు తిప్పలు తప్పడం లేదు. పత్తిలో కలుపు సమస్యను అధికమించేందుకు కూలీల కొరత రైతులకు శాపంగా మారింది. గ్రామాల్లో కూలీల కొరత ఉండటంతో రైతులు ఇతర పట్టణ ప్రాంతాల నుంచి వాహనాల ద్వారా తీసుకొస్తున్నారు. దీంతో అదిక ఖర్చులు అవుతున్నాయని లబోదిబోమంటున్నారు. రెండు జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది అధికారులు ప్రభుత్వం ప్రతి పంటపై నష్టం అంచనా వేసి పరిహారం అందించాలని రైతులకు కోరుతున్నారు.

## ఆర్ఎంపీలపై దాడులు ఆపాలి

**ఆదరణ గ్రామీణ వైద్యులసంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 11(నినాదం):**




గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలను నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించే ఆర్ఎంపీ పీఎంపీలపై దాడులు నిలిపివేయాలని సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం,గురువారం గోవిందరావుపేట కేంద్రంలో ఆర్ఎంపీలపై దాడులకు నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ వ్యవస్థను రద్దు చేసేందుకు కొంతమంది కార్పోరేట్ ఆసుపత్రులతో కుమ్మక్కై గత సంవత్సరం నుండి ఐఎంఏ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆర్ఎంపి పీఎంపీ వైద్యులపై దాడులు చేస్తూ కేసులు బనాయించడం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు, గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి పగలు అనే తారతమ్యం లేకుండా ఆర్ఎంపీలు ప్రథమచికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రభుత్వ వైద్యులు సైతం ప్రాణభీతితో ఉన్నప్పటికీ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ వైద్యుల కంటే ముందుండి వైద్య సేవలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ పీఎంపీలపై దాడులు నిలిపివేసి ప్రభుత్వం నుండి శిక్షణ ఇచ్చి గౌరవ వేతనం అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో ఆర్ఎంపీ పీఎంపీలకు శిక్షణ ఇచ్చి గుర్తింపు కార్డులు అందజేయడం జరిగిందన్నారు, మరికొంత మందికి అందజేయాల్సిన అవసరం ఉండగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మృతి చెందారని తెలిపారు, ఆర్ఎంపీ పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, ప్రథమ చికిత్స చేసే అధికారాలు కల్పించాలని, నెలకు 3వేల గౌరవేతనం చెల్లించాలని, గోవిందరావుపేట గ్రామీణ ఆదరణ వైద్యుల సంఘం మండల శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని తెలిపారు, కాగా ఈ నిరసన దీక్షకు ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ సూరి శ్రీనివాసరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు నెమలి నరసయ్య, పలువురు నిరసన దీక్షకు మద్దతు తెలిపారు.

## తొర్రూరు దేవాదాయ భూముల ఆక్రమణపై విచారణ జరిపించాలి

**సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్**
**రాష్ట్ర ప్రజావాణి వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి వినతి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):**



మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న దేవాదాయ భూములు ఆక్రమణకు గురయ్యాయని వీటిపై విచారణ జరిపించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోతు సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హైదరాబాదులోని ప్రజావాణిలో తొర్రూరులోని దేవాదాయ భూముల అన్యాక్రాంతంపై విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రజావాణి వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ.. తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూములు సర్వేనెంబర్ 130లో గల 6 ఎకరాలు గల ఎండోమెంట్ భూమిలో కొంత ఆక్రమణకు గురైందని.. ఆక్రమణదా రులకు తొర్రూరు మున్సిపల్ శాఖ నిర్మాణాల కోసం పర్మిషన్లు ఇస్తూ ఆక్రమణదారులను ప్రోత్సహించడమేమిటని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో దసరా ఉత్సవాలు జరుపుతున్న కమిటీ ఎండోమెంట్ స్థలంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును నిధులు కావాలని విన్నవించగా ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే నిధుల నుండి సహకారం అందిస్తే కొంతమేర గోడ ఏర్పాటు చేయడం జరిగిందని దానితో కొంత ఆక్రమణకు గురికాకుండా కాపాడడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే స్పందించి ఈ విషయంపై తగు విచారణ జరిపించి ఎండోమెంట్ భూములలో చుట్టూ బౌండరీస్ ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురికాకుండా ఉంటుందని అన్నారు. అసలు ఎండోమెంట్ భూమి ఎంతో దాని బౌండరీస్ ఏర్పాటు చేసి ఆక్రమించిన ఆక్రమణదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇంటింటికి ఓటర్ల సవరణ సర్వే నిర్వహించాలి

**భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 11(నినాదం):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రతి ఒక్క నూతన ఓటర్లు జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎన్నికల సంగం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం చేపట్టినందున నూతన ఓటరు నమోదు, చిరునామా మార్పు, పోలింగ్ కేంద్రం మార్పుకు అవకాశం కల్పించినట్లు వివరించారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో బూతు స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్బహించి అర్హులైన ప్రతి ఒక్కరిని నూతన ఓటరుగా నమోదు చేస్తారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా అక్టోబర్ 29 ప్రకటించబడుతుందని, ముసాయిదాపై నవంబర్ 29 అభ్యంతరాలు స్వీకరిస్తామని వచ్చిన అభ్యంతరాలను 24 డిసెంబర్ తేదీ వరకు పరిష్కరిస్తారని అన్నారు. అభ్యంతరాలు పరిష్కారం తదుపరి 1.1.2025న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ చేస్తారని, 6.1.2025 తేదీన తుది ఓటరు జాభితా ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ముున్సిపాలిటీకి ఆదాయ మార్గాలు పెంచుకోవాలి**
**గైర్హాజరయ్యే అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 11(నినాదం):**




భూపాలపల్లి మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ సిగ్గెం వెంకటరాణి అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధి విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దన్నారు. సీఎస్ఆర్ నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో సింగరేణి కార్మికులు ఎక్కువగా ఉన్నారని, కార్మికుల నివాస గృహాలకు నీటి సమస్య రాకుండా ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి సంస్థ గనుల ఏర్పాటు ప్రజాభిప్రాయ సేకరణలో ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యత తానే తీసుకుంటానన్నారు. మున్సిపల్ ఆస్థులు పరిరక్షణకు ఐరన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూముల రక్షణలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు, కోతుల బెడద నిర్మూలనకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పచ్చదనం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, వన మహోత్సవంలో బాగంగా విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అదే విధంగా ప్రతి వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. సర్వ సభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు వెల్లడించిన సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

**అధికారుల గైర్హాజర్‌పై అసహనం**

సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సర్వ సభ్య సమావేశానికి అధికారులు ఎందుకు హాజరు కావడం లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రశ్నించారు. సింగరేణి పారిశ్రామిక ప్రాంతమైన భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో జరిగే ఈ సమావేశానికి సింగరేణి జీఎం ఎందుకు రావడం లేదని, అధికారులు రాకుండా సమావేశం నిర్వహిస్తే ఫలితం ఏంటిదని అసహనం వ్యక్తం చేశారు. సమస్యలపై అధికారులు పట్టింపులేమి దోరణితో వ్యవహరిస్తే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందన్నారు. చెరువు శిఖాల్లో అనుమతులు ఇస్తే ప్రభుత్వ భూములను ఎలాంటి పరిరక్షించుకుంటామన్నారు. మున్సిపల్ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్, శాసనసభ్యుడు చెప్పినా పనులు చేయకపోతే మున్సిపల్ కమిషనర్ ఎందుకు ఉన్నట్లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి పరిధిలోని వార్డుల్లో వ్యర్దాలు తొలగించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నెలల తరబడి అపరిశుభ్రత నెలకొంటే ప్రజలు ఆనారోగ్యాలకు గురి కారా అని అన్నారు. ప్రజా సంక్షేమం, సమస్యల పరిష్కారం విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సర్వసభ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 11(నినాదం న్యూస్)**



మును గోడు నియోజకవర్గ వ్యాప్తంగా మిషన్ భగీరథ గ్రిడ్ పనుల తీరుపై అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్య లేకుండా చూడాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సూచించారు. లింగోటం నీటి శుద్ధి కేంద్రం నుండి మునుగోడు నియోజకవర్గానికి జరిగే నీటి సరఫరా ఎలా ఉంది ఎంతవరకు సరిపోతుంది, ఇంకా ఎంత అవసరం ఉందనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మిషన్ భగీరథ తాగునీటి కేటాయింపులు జరగలేదని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి కేటాయింపులు పెంచాలన్నారు. దీనికోసం మోటార్ల కెపాసిటీ పెంచాల్సి ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి అధికారులు తీసుకురాగా వెంటనే మోటార్ల కెపాసిటీ పెంచడానికి కావలసిన ప్రపోజల్స్ పంపించాలని అధికారులను ఆదేశించారు. రాబోయే కాలంలో మునుగోడు నియోజకవర్గంలోని చండూరు చౌటుప్పల్ మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, భవిష్యత్తు జనాభాను దృష్టిలో ఉంచుకొని తాగునీటి కేటాయింపులు జరగాలని కోరారు.వచ్చే వేసవి వరకు నియోజకవర్గంలో తాగునీటి కొరత లేకుండా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందించాలన్నారు.

## 22వ వార్డులో కొలువు దీరనున్న దుర్గామాత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)**



రానున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సూర్యాపేట పట్టణంలోని 22వ వార్డు రాజీవ్ నగర్ లో భారీ దుర్గామాత విగ్రహం కొలువు దీరనున్నదని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొబ్బిళ్ళ కరుణాకర్, కోశాధికారి చీకూరి సాయి గౌడ్ తెలిపారు. మహారాష్ట్రలోని సోలాపూర్ లో 1,68,000 రూపాయల ఖర్చుతో భారీ అమ్మవారి విగ్రహాన్ని తయారు చేయిస్తున్నామని అన్నారు. 18వ వార్షికోత్సవానికి వార్డు ప్రజలు సహకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 ( నినాదం న్యూస్)**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని వాసవి నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతి లను పూజించడం వలన పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా 3000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## మోడల్ పాఠశాలలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ




**కాటారం, సెప్టెంబర్ 11 నినాదం న్యూస్**

కాటారం మండలంలోని గంగారం మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ ఈసందర్భంగా మన ఊరు మనబడి పనులు జరుగుతున్న తీరును క్షుప్తంగా పరిశీలించారు. మన ఊరి మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పనులను శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో కొనసాగించి అందించాలన్నారు. నాణ్యత విషయంలో ఎలాంటి ఆటుపోట్లు కలిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం విద్యార్థుల భవితవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో కోట్ల నిధులను ఖర్చు చేస్తుందని, అలాంటి పనులను సదరు కాంట్రాక్టర్లు నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల తమ భవితవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గుత్తేదార్లు తమ ముందుచూపుగా వ్యవహరించుకోవాలన్నారు. వెను వెంటనే పనులను పూర్తి చేసి పాఠశాల సిబ్బందికి అందజేసి అందుబాటులోకి తీసుకురావాలని సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆదేశించారు. వారివెంట మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, సంబంధిత ఏఈఈతో పాటు మోడల్ పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# మహిళల భద్రతే "షి" టీమ్ లక్ష్యం

- విద్యోదయ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
- ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే షి టీం నెంబర్‌కు ఫోన్ చేయండి
- కరీంనగర్ షి టీం అధికారి శ్రీలత
- మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తాం
- అవగాహన కార్యక్రమంలో పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్) :** మహిళల భద్రతే షి టీం లక్ష్యమని వారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షించబడతారని షీ టీం జిల్లా అధికారి శ్రీలత తెలిపారు. మహిళల భద్రతపై షీ టీం ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యోదయ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తో కలిసి వారు నిర్వహించారు.వారు మాట్లా డుతూ, విద్యార్థులు ఒక ఉన్నత లక్ష్యంతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎద గాలని వారు సూచించారు. ఇప్పుడు కష్టప డితే జీవితంలో సుఖ పడతా రని ఆడపిల్లల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే షీ టీం నెంబర్ కు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తామని వారు తెలిపారు. తల్లిదండ్రులు మీపై ఎంతో నమ్మకాన్ని పెట్టుకొని మిమ్మల్ని చదివిపిస్తున్నారని వాళ్ల పడే కష్టాన్ని మీరు దృష్టిలో పెట్టుకొని జీవి తంలో ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా మొ బైల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకోవాలని దాని ద్వారా ఎన్ని లాభాలు ఉంటాయో నష్టాలు కూడా అంతే ఎక్కువగా ఉంటాయని వారు తెలిపారు. కొంతమంది పిల్లలు ఇంటికి వెళ్ళగానే తల్లిదండ్రులను మొబైల్ ఫోన్ ఇవ్వాలంటూ అల్లరి చేస్తున్నారని అది మంచి పద్ధతి కాదని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు సూచించారు. ఇంట్లో తల్లిదండ్రుల మాటలు పాఠశాలలో ఉపాధ్యాయుల మాటలు విని సక్రమమైన మార్గంలో పయనించాలని వారు సూచించారు. మీకు ఏ సమస్య ఉన్న మీ తల్లిదండ్రులకు గాని మీ గురువులకుగాని లేక స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే మీకు న్యాయం చేస్తామని వారు తెలిపారు. మీకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే కరీంనగర్ షి టీం నెంబర్ 87126770759 నెంబర్ కు ఫోన్ చేస్తే చాలని మీ సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులకు విద్యోదయ పాఠశాల కరస్పాండెంట్ ఏబూసి కౌశిక్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ధర పలికిన తెల్ల బంగారం

**- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా లోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరుపొందిన జమ్మికుంట పత్తి మార్కెట్ లో ఈ ఖరీఫ్ సీజన్ లోనే తెల్ల బంగారానికి అత్యధిక ధర పలికింది. గత వారం రోజులుగా నిలకడగా ఉన్న పత్తి ధరలు బుధవారం అమాంతం పెరిగి క్వింటాలుకు రూ.7800 ల రూపాయలకు ప్రైవేటు వ్యాపారులు పత్తిని కొనుగోలు చేశారు. బుధవారం వివిధ ప్రాంతాల నుండి పత్తి రైతులు జమ్మికుంట మార్కెట్ కు 131 క్వింటాళ్ల విడిపత్తిని మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ. 7800లు, కనిష్ట ధర రూ. 7400లు, మోడల్ ధర రూ. 7600 లతో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. కాగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి పత్తి ధరలు రూ. 7000 ల నుండి రూ.7600 వరకు పలకగా, నేడు( బుధవారం) అమాంతంగా రూ.400లు పెరిగి రికార్డు స్థాయిలో ధరలు నమోదు అయ్యాయి. దీంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్-అంతర్జాతీయ మార్కెట్లో పత్తి గింజలకు, పత్తి బేళ్ళకు డిమాండ్ పెరిగిన కారణంగానే పత్తి ధరలు పెరిగినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

# విఘ్నేశ్వరుడికి వెలిచాల ప్రత్యేక పూజలు



**కరీంనగర్, సెప్టెంబర్ 11(నినాదం న్యూస్ )** వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని బుదవారం కరీంనగర్ పట్టణంలోని పలు వినాయక మండపాలను వెలిచాల రాజేందర్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వావిలాలపల్లి, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మారుతి నగర్, భగత్ నగర్, సాయినగర్ తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయచోట్ల మండపాల నిర్వాహకులు నాయకులు ఘనంగా సన్మానించారు. నాయకులు మండపాల నిర్వాహకులు, ప్రజలు వెలిచాల రాజేందర్ రావుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడినీ వేడుకున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురమల్ల శ్రీనివాస్, 41 డివిజన్ కార్పొరేటర్ భూమ గౌడ్, 30 డివిజన్ కార్పొరేటర్ నేతి కుంట యాదయ్య, కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గంట శ్రీనివాస్, వినాయక మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సిపి మొహంతి



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక పోలీస్‌స్టేషన్‌ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేశారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా మరియు ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా పి.డి.ఎస్. బియ్యం,పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్సై తోట.తిరుపతి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హోమాలు

**గణపతిని భక్తిశ్రద్ధలతో పూజించాలి: మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి**





**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)** జమ్మికుంట పట్టణంలో బుధవారం పలు వినాయక మండపాల వద్ద హెూమాలు పూజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక గీత మందిర్ సమీపంలో బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హెూమాలు నవగ్రహా పూజలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వినాయక మండపాల వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి అనేది ప్రజలు భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆదిదేవుల కు మొదటి గురువు వినాయకుడు అని ఆయన అన్నారు. మన ఇండ్లలో ఏ శుభకార్యం మొదలుపెట్టిన మొదట నిర్వహించేది గణపతి పూజ అని ఆయన గుర్తు చేశారు. భక్తులందరూ కూడా ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకొని అహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా నిమజ్జనాన్ని నిర్వహించుకోవాలని ఆయన భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య జిల్లా యూత్ నాయకులు సాయిని రవి నాయకులు కసుభోజుల వెంకన్న సలీం చిన్నింటి నాగేంద్ర ఎగ్గని శ్రీనివాస్ ఆవుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


# పౌష్టికాహార లోపంతో రక్తహీనత : ఐసిడిఎస్ సీడీపీఓ మమత




**జగిత్యాల, సెప్టెంబరు 11(నినాదం న్యూస్):** పౌష్టికాహార లోపంతో రక్తహీనత ఏర్పడుతుందని ఐసిడిఎస్ సీడీపీఓ మమత తెలిపారు. జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ 3 వ సెక్టార్ లో పోషణ మాసం సందర్భంగా బుధవారం పోషణ మాసం సెక్టార్ లెవెల్ ప్రోగ్రాం ముస్లిం కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ ప్రోగ్రాం ను ఉద్దేశించి సీడీపీఓ మమత మాట్లాడుతూ తల్లులకు కిశోర బాలికలకు లోప పోషణ నివారణకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. అందుబాటులో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించి ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన పోషకాహార పదార్థాల గురించి వివరించినారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెల పిల్లల బరువు తీయడం వలన పిల్లల ఆరోగ్య స్థితి అంచనా వేయబడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం లబ్ధిదారులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు ఇప్పటి నుండి పూర్వ ప్రాథమిక విద్యా పాఠశాలలుగా మారుతున్నాయని ప్రతి ఒక్కరూ పిల్లలను సెంటర్ కు పంపించాలని సూచించారు. పోషన్ బి పడాయి బి'అనే కార్యక్రమం ద్వారా పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యా అందించడం జరుగుతుందన్నారు. పోషణ మాసం థీమ్ లో భాగంగా పిల్లలకు చిత్రాలు చూపిస్తూ కథ చెప్పారు గర్భిణీలకు శ్రీమంతాలు,6 నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి, కౌన్సిలర్స్ ఆసియా సుల్తానా, హర్షిన్ లు, మహిళా సాధికారికత నుండి అశ్విని,గౌతమి ఏఎన్ఎం రాణి, అంగన్వాడి టీచర్లు, తల్లులు, ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# ఇరాక్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులు: 4 నెలలుగా జీతాలు లేవు

- **స్పందించిన ప్రజావాణి అధికారి దివ్యా దేవరాజన్**





**జగిత్యాల సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):** ఇరాక్ దేశంలోని బస్రాలో గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకుండా కంపెనీ యాజమాన్యం ఇబ్బంది పెడుతున్నదని ముగ్గురు బాధితుల పక్షాన వారి కుటుంబ సభ్యులు బుధవారం హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బాధితుల వెంట టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ యూకే ఉపాధ్యక్షులు రంగుల సుధాకర్ గౌడ్, ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం ప్రతినిధి మహ్మద్ బషీర్ అహ్మద్ లు ఉన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కొరండ్లపల్లి కి చెందిన పంగ సత్తయ్య, బుగ్గారం మండలం సిరికొండ కు చెందిన బట్టు హరీష్, నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం తల్వేద కు చెందిన ఒరికె నడిపి రాజన్న గత రెండేండ్లుగా ఇరాక్ లోని బస్రా పట్టణంలో ఒక నిర్మాణ కంపెనీలో కూలీలుగా పనిచేస్తున్నారు.ఇరాక్ లో చిక్కుకున్న బాధితులు పంగ సత్తయ్య భార్య రమ, బట్టు హరీష్ తల్లి సుగుణ, ఒరికె నడిపి రాజన్న భార్య గంగలత లు ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యా దేవరాజన్ ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. నాలుగు నెలల జీతం బకాయిలు, ఉద్యోగ అనంతర ప్రయోజనాలు (ఎండ్ ఆఫ్ సర్వీస్ బెనిఫిట్స్) ఇప్పించి ముగ్గురిని ఇరాకు నుంచి ఇండియాకు తెప్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వ జీఏడి ఎన్నారై అధికారి ఎస్. వెంకట రావు తో దివ్యా దేవరాజన్ వెంటనే ఫోన్ లో మాట్లాడారు. ఇరాక్ లోని ఇండియన్ ఎంబసీ దృష్టికి ఈ సమస్యను తీసికెళ్లాలని కోరారు. తర్వాత బాధితుల కుటుంబ సభ్యులు సచివాలయంలోని ఎన్నారై విభాగం అధికారి ఇ. చిట్టిబాబును కలిసి వివరాలు అందజేశారు.

# గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు.



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆ బాబి జమ్మికుంట బస్టాండ్ దగ్గర హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుడి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ప్రజలకు సకల శుభాలు జరిగి విఘ్నాలు తొలగిపోవాలంటే ఆ గణేశుడి ని భక్తిశ్రద్ధలతో పూజించాలని ఆయన సూచించారు. నవరాత్రి ఉత్సవాలను శాంతిభద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో భక్తి పాటలు భజనలు చేస్తూ భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం హనుమాన్ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన అన్నారు. లేనివారికి పెడితే పుణ్యం వస్తుందని అన్నాన్ని వృధా చేయొద్దని ఆయన కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ సర్వేయర్ మనోజ్ కుమార్ రెవెన్యూ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీగా బిజెపి

**బిజెపి మహిళ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి.**



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):** దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీగా బిజెపి ఉన్నదని మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలా దేవి అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలో బీజేపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద ఎత్తున యువత ఈరోజు జమ్మికుంట పట్టణంలో బిజెపి సభ్యత్వం తీసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలాదేవి మాట్లాడుతూ దేశంలో ఉన్న అత్యధిక రాజకీయ పార్టీలు కొంత మంది వ్యక్తుల మీద ఆధారపడి ముందుకు వెళ్తాయని, కానీ బీజేపీ పార్టీ కార్యకర్తల పార్టీ అని, ఇది ఒక వ్యక్తి మీద ఆధారపడి నడిచే పార్టీ కాదని, సమిష్టి నిర్ణయం ప్రకారం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి ప్రతి కార్యకర్త సభ్యత నమోదు చేసుకోవాలని సూచించారు. . కేంద్రంలోని బీజేపీ (నరేంద్ర మోడీ) ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతం కావడం జరిగిందని తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా మోడీ గారి పరిపాలన వున్నదని నిర్మలాదేవి కితాబిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని, వారు ఎన్నికల సమయంలో చెప్పిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా కనుమరుగు అయిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు అండగా బిజెపి పార్టీ వున్నదని, తెలంగాణ ప్రజలు కూడా బిజెపి తెలంగాణలో అధికారం రావాలని కోరుకుంటున్నారని, దానికి నిదర్శనమే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్లు, సీట్లు అని అన్నారు. ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ఉన్నారని, వారు ఈ ప్రాంత అభివృద్ధి తో పాటు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటారని నిర్మల దేవి భరోసా ఇచ్చారు. బీజేపీ కార్యకర్తలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం చేయాలని సూచించారు. తటస్థంగా ఉన్న వ్యక్తులను, ముఖ్యంగా యువతను, మహిళలను,రైతులను, కార్మికులను పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, కైలాస కోటి గణేష్, కొలకని రాజు, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటికల స్వరూప, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, మోడెం రాజు, బల్సుకురి రాజేష్, గిరవేణి విజేందర్, గండికోట సమ్మయ్య, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపా రాణి, ఉడుగుల రవికుమార్, రెవెలి శీను, ముకుందం సుధాకర్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, పొన్నగంటి రవికుమార్, మాదాడి సమ్మిరెడ్డి, మంతిని అశోక్ తాళ్లపల్లి తిరుపతి, గట్టు రాకేష్, పోలు వెంకటేష్, పోలు అన్నమయ్య, ఆకుల పోశయ్య, దార కృష్ణ చందా మహేందర్, కేశ స్వరూప, మైస భాగ్య, ఇజిగిరి రవీందర్, నెల్లి రాజు, రామస్వామి, మైస లక్ష్మి, కోడూరి శ్రీకాంత్, మేడిపల్లి మహేష్ మిల్ పూరి రాజు తదితరులు పాల్గొన్నారు


# 14న అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం



**కరీంనగర్, సెప్టెంబర్ 11(నినాదం న్యూస్ ):** ఈనెల 14వ తేదీ శనివారం రోజు ఉదయం 11 గంటలకు స్థానిక రెవెన్యూ గార్డెన్ లోకరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ప్రకటించారు.ఈ సమావేశానికి బ్యాంకు గౌరవ సభ్యులందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పత్రిక ముఖంగా గౌరవ సభ్యులందరినీ కోరినారు.గతంలో ఉన్న పాలకవర్గ సభ్యులు సర్వసభ్య సమావేశాన్ని తూతు మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారని, ఇప్పుడు ఆ విధానానికి స్వస్తి పలికి సభ్యులందరికీ బ్యాంక్ యొక్క సాధక బాధకాలు తెలియపరచి అందరి సమక్షంలో నిర్ణయాలు తీసుకొని బ్యాంకును అభివృద్ధి పదంలో తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్క సభ్యునికి ఈ సమావేశ వివరాలు తెలియాలని నేడు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశం ద్వారా తెలిపినారు. ఇట్టి సర్వసభ్య సమావేశానికి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడంతో పాటు కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకుకు కరీంనగర్ మెయిన్ బ్రాంచ్ తో పాటు జగిత్యాల్లో బ్రాంచ్ ఉంది. ఇప్పుడు మధురానగర్ గంగాధర ఎక్స్ రోడ్ బ్రాంచ్ ను కూడా ఏర్పాటు చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని త్వరలో . మంత్రి పొన్నం ప్రభాకర్ సమయానుసారం వారి చేతుల మీదుగా ప్రారంభం నూతన శాఖలను ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తు న్నాం అని అన్నారు.ఈ సమావేశంలో అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస రెడ్డి తోపాటు మడుపు మోహన్, మూక భాస్కర్, విద్యాసాగర్ లక్ష్మణ్ రాజు , సందీప్, రవీందర్ రెడ్డి బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సందర్శించి


# మద్దతు కోరిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 11(నినాదం న్యూస్ ):** నేడు కరీంనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సైన్స్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మానకొం డూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశా లను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ , మెదక్ పట్టాభద్రుల శాసనమండలి నియోజకవర్గ అభ్యర్థి డా వి.నరేందర్ రెడ్డి సందర్శించి పలువురు అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి రాబోయే శాసనమండలి ఎన్నికలలో వారి అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఘన విజయం సాధించే దిశగా చేయుతనందిచాలని కోరారు. విద్యావ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగిన వాడిగా ప్రైవేట్ జూనియర్ కళాశాలల రాష్ట్ర అధ్యక్షునిగా అనుభవం కలిగి ఎన్నో సేవలను అందించి నేడు పట్టాభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి పోటీ చేయడం జరుగుతున్నదని తెలుపుతూ మీరందరు నా యొక్క అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

అవని

# సమతుల ఆహారమే.. ఆరోగ్యానికి హామీ





**మన ఆరోగ్యానికి సమతుల ఆహారమే హామీ ఇస్తుంది. రోజువారీ భోజనంలో అన్నంతోపాటు ఐదు రకాల రంగురంగుల కూరగాయలను సమపాళ్లలో తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే తినే పళ్లాన్నే కాకుండా మన జీవితాన్నీ రంగులమయం చేసుకోవచ్చు. ఆరోగ్యంగా బతికేయొచ్చు.**

**క్యారట్లు...** 128 గ్రాములు తీసుకోవాలి. వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. రోజువారీగా అవసరమైన ఎ విటమిన్‌లో 119 శాతం దీన్నుంచి లభిస్తుంది. క్యాన్సర్ నివారణకు వీటిలో ఉండే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ దోహదపడుతుంది.

**పాలకూర..**
30 గ్రాములు తీసు కోవాలి. రోజువారీ విట మిన్ ఎ అవసరంలో 16 శాతం లభిస్తుంది. అలానే విటమిన్ కె 120 శాతం అందుతుంది. క్యాన్సర్ ముప్పును పాలకూర తగ్గిస్తుంది.

**బ్రకోలి...** 91 గ్రాముల బ్రకోలి నుంచి రోజువారీ విటమిన్ కె 77 శాతం లభిస్తుంది. విటమిన్ సి 90 శాతం అందుతుంది. అదనంగా ఫోలేట్, మాంగనీస్, పొటాషియం కూడా లభిస్తాయి. ఇది కూడా క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. గుండెజబ్బులకు సంబంధించిన ఇన్‌ఫ్లమేటరీ కారకాలను నియంత్రిస్తుంది.

**పచ్చి బటానీలు...**
160 గ్రాముల బటానీల్లో 9 గ్రాముల ఫైబర్, 9 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఎ, సి, కె విటమిన్లు, రిబోఫ్లెవిన్, థయామిన్, నియాసిన్ లాంటి బి కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, ట్యూమర్ల ముప్పు తగ్గడానికి పచ్చి బటానీలు దోహదపడతాయి.

**కేల్..**
21 గ్రాముల కేల్‌లో పొటాషియం, క్యాల్షియం, కాపర్, ఎ, బి, సి, కె విటమిన్లు అందుతాయి. రక్తంలో చక్కెర స్థాయులు, బీపీ, కొలెస్ట్రాల్ స్థాయులను ఇది తగ్గిస్తుంది.




## చికెన్ ఫ్రిడ్జ్‌లో పెడుతున్నారా?



నాన్ వెజ్ ప్రియులకు ఎక్కువగా చికెన్ అంటే ఇష్టం ఉంటుంది.. చికెన్ లో ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి.. అందుకే చాలా మంది చికెన్ ను తినడానికి ఆసక్తి చూపిస్తారు.. కొంతమంది రోజూ నాన్ వెజ్ ను తింటారు.. అలా తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నా పెద్దగా పట్టించుకోరు.. అంతేకాదు రోజూ బయటకు వెళ్లి తెచ్చుకోవడం కష్టం అని తెచ్చుకొని ఫ్రిడ్జ్ లో దాచి పెట్టుకుంటారు.. చికెన్ ను ఫ్రిడ్జ్ లో పెట్టుకొని తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.. కొన్ని టిప్స్ పాటించాలని చెబుతున్నారు.. అవేంటో ఒక్కసారి చూసేద్దాం.. ఫ్రిడ్జ్?లో చికెన్? స్టోర్ చేయడమనేది ఎప్పటినుంచో వస్తుంది. ఎందుకంటే దీనిలో స్టోర్ చేయడం చాలా సులభం, సౌకర్యవంతంగా ఉంటుంది కాబట్టి. అయితే చికెన్?ను ఫ్రిడ్జ్?లో ఉంచవచ్చా.. లేదా? అది ఎంతకాలం సురక్షితంగా ఉంటుంది వంటి విషయాలు గురించి ఎప్పుడైనా తెలుసుకున్నారా? ఇప్పటికైనా తెలుసుకోండి.. చికెన్ వండకుండా ఫ్రిడ్జ్ లో పెట్టడం వల్ల రెండు రోజులు బాగానే ఉంటుందట.. అలాగే వర్ధినదాన్ని పెడితే నాలుగు రోజులు ఉంటుందని చెబుతున్నారు.. 4 C కంటే తక్కువ ఉష్ణోగ్రతలలో బ్యాక్టీరియా నెమ్మదిగా వృద్ధి చెందుతుంది. కాబట్టి ఫ్రిజ్?లో చికెన్?ను స్టోర్ చేయడం వల్ల బ్యాక్టీరియా పెరుగుదల నెమ్మదిస్తుంది. చికెన్?ని గాలి చొరబడని కంటైనర్?లో ఉంచి ఫ్రిడ్జ్?లో పెడితే ఇంకా మంచిది.. ఇక కర్రీని కూడా అంతే అలానే నిల్వ ఉంచవచ్చునట.. అది బూడిద రంగులో లేదా ఆకుపచ్చ రంగులో మారితే ఆ చికెన్ చెడిపోయినట్లు గుర్తించాలి.. ఇక దాన్ని వెంటనే పడేయ్యడం మంచిది..

## గుమ్మడి గింజల ప్రయోజనాలు



గుమ్మడి గింజలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.. శరీరానికి కావలసిన అన్ని పోషకాలు ఇందులో ఉన్నాయి.. ముఖ్యంగా మెదడు పనితీరు మెరుగు పరుస్తుంది..
జింక్, , ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండటం వల్ల గర్భిణీ స్త్రీలకు గుమ్మడి గింజలు చాలా మంచివి.. ఎలా తీసుకుంటే మంచి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..
ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండటం వల్ల గర్భిణీ స్త్రీలకు గుమ్మడి గింజలు చాలా మంచివి వీటిలో అధిక శాతం మెగ్నీషియం ఉంటుంది. రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.. గుమ్మడి గింజల్లోని డయాబెటిక్ లక్షణాలను నియంత్రించే గుణాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తాయి.మంచి నిద్రకు సహాయపడతాయి.. ఫైబర్ , ప్రోటీన్ పుష్కలంగా ఉండటం వల్ల గుమ్మడి గింజలు ఎక్కువ సేపు పొట్ట నిండిన భావన కలిగిస్తాయి..
బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఎముకల ఆరోగ్యానికి గుమ్మడి గింజలు చాలా మంచివి.. సంతానలేమి సమస్యతో బాధపడే పురుషుల్లో స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడానికి గుమ్మడి గింజలు సహాయపడతాయి.. జుట్టు సంరక్షణలో కూడా ఇవి సహాయ పడతాయి.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి
నోట్ : సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఎన్టీవీతెలుగు.కామ్ బాధ్యత వహించదు.

## యాలుకల ప్రయోజనాలు



ఉదయం ఖాళీ కడుపుతో వేడి నీళ్లను తీసుకుంటారు.. మరికొందరు వాటర్ మాత్రమే తీసుకుంటారు.. అయితే యాలుకలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో చాలా మందికి తెలియదు.. పరగడుపున యాలుకలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. మన వంటగదిలో పోపుల పెట్టేలో ఉండే సుగంధ ద్రవ్యాలలో యాలుకలు కూడా ఒకటి.. యాలకులను తరచుగా వినియోగించడం వల్ల ఎన్నో రకాల సమస్యల నుంచి బయటపడవచ్చు. ఇందులో విటమిన్స్ తో పాటు ఫైబర్, జింక్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం లాంటి అనేక పోషక పదార్థాలు ఉన్నాయి. నోటి దుర్వాసన లాంటి సాధారణ సమస్యలతో పాటు గుండెపోటు లాంటి అసాధారణ సమస్యలను నివారించడంలో యాలకులు కీలకపాత్ర వహిస్తాయి అధిక బరువును తగ్గాలని అనుకొనేవారు యాలుకలను తీసుకొని వేడి నీటిని తీసుకుంటే సులువుగా బరువు తగ్గుతారు.. పరగడుపుతో యాలకులను తీసుకోవడం వల్ల పురుషులలో స్పెర్మ్ నాణ్యత మెరుగుపడుతుంది. స్పెర్మ్ కౌంట్ కూడా బాగా పెరుగుతుంది. లైంగిక సామర్థ్యాన్ని యాలుకలు మెరుగుపరుస్తాయి. అంతేకాదు విపరీతంగా బరువు ఉన్నవారు బరువు తగ్గడానికి రోజు ఖాళీ కడుపుతో యాలుకలను తీసుకోవడం ప్రయోజనాన్ని చేకూరుస్తుంది.. అలాగే స్త్రీల లైంగిక సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.. జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా యాలుకలు ఎంతో మేలు చేస్తాయి.
**నోట్ :** ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి.

# తక్షణ శక్తికి..

లంఖణం పరమౌషధం అంటారు. ఏదన్నా అనారోగ్యం వచ్చినప్పుడు ఒంట్లో శక్తి అంతా జీర్ణశక్తికి ఖర్చయిపోకుండా ఈ సూచన చేస్తారు. కానీ, ఇప్పటి రోజులు వేరు! ఉరుకుల పరుగుల జీవితంలో అనారోగ్యాన్ని తట్టుకుంటూనే రోజువారీ పనులకు కావల్సిన శక్తి అందుకోవాలి. అలాగని జీర్ణశక్తి మీద భారమూ పడకూడదు. దానికోసం ఉపయోగపడే కొన్ని ఆహార పదార్థాలు ఇవి



**చికెన్ సూప్:** ఇందులోని అమైనో యాసిడ్స్ కఫాన్ని నియంత్రిస్తాయి. వాపును, గొంతులో గరగరను తగ్గించే గుణమూ దీనికి ఉంది.

**అల్లం టీ:** రోగ నిరోధక శక్తిని పెంచి, వికారాన్ని తగ్గించి,జీర్ణవ్యవస్థకు సాయం చేస్తుంది.

**అరటిపండు:** తేలికగా జీర్ణమవుతుంది. ఇందులోని విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఒంట్లోని ఎలక్ట్రోలైట్స్‌ను సమతులంగా ఉంచుతుంది.

**ఆలుగడ్డ:** ఉడికించిన ఆలుగడ్డలు చక్కగా జీర్ణమవుతాయి. రుచిగానూ ఉంటాయి. వీటిలోని విటమిన్ సి, బి6 ఆరోగ్యాన్ని పుంజుకునేలా చేస్తాయి.

**అన్నం:** చాలామందికి తెలియకపోవచ్చు కానీ, అనారోగ్యంగా ఉన్నప్పుడు మెత్తగా పిసికిన అన్నాన్ని మించిన బలవర్ధక ఆహారం లేదు. త్వరగా జీర్ణమై తగినంత శక్తినిస్తుంది.

## ఎయిర్ ఫ్రైడ్ కోకోనట్ ష్రింప్

**కావలసిన పదార్థాలు:**
మైదాపిండి: అర కప్పు, మిరియాల పొడి: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, బ్రెడ్ పొడి: ఒక కప్పు, ఎండు కొబ్బరి తురుము: అర కప్పు, గుడ్లు: రెండు, పచ్చి రొయ్యలు: ఒక కప్పు, మయోనీజ్: అర కప్పు, స్పైసీ చిల్లీ సాస్: ఒక టేబుల్ స్పూన్, థాయ్ స్వీట్ చిల్లీ సాస్: ఒక టేబుల్ స్పూన్.

తయారీ విధానం
ఒక పెద్ద గిన్నెలో మైదాపిండి, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. మరో గిన్నెలో కొబ్బరి తురుము, బ్రెడ్ పొడి వేసి కలపాలి. మూడో గిన్నెలో గుడ్ల సొన వేయాలి. ఇప్పుడు శుభ్రం చేసుకున్న ఒక్కో రొయ్యను ముందుగా పిండి, తర్వాత కొబ్బరి మిశ్రమం, చివరగా గుడ్డు సొనలో ముంచి పక్కనపెట్టాలి. వాటన్నిటినీ ఎయిర్ ఫ్రైయర్ బాస్కెట్‌లో పెట్టి, 400 డిగ్రీల దగ్గర ఉడికించాలి. దానికి 10-12 నిమిషాల సమయం పడుతుంది. వీటిని మయోనీజ్, చిల్లీ సాస్ మిశ్రమంతో నంజుకుని తింటే రుచిగా ఉంటాయి. చక్కని సాయంకాల ఫలహారం ఇది.




NINADAM MARKET

# సరికొత్తగా ఈవీ కారుని లాంచ్ చేసిన... ఎంజీ మోటార్స్

## రూ.9.99లక్షల ధరతోనే మార్కెట్‌లోకి..



బ్రిటిష్‌కు చెందిన ప్రముఖ కార్ల కంపెనీ ఎంజీ మోటార్స్ భారత మార్కెట్‌లోకి మరో ఈవీ కార్‌ను బుధవారం లాంచ్ చేసింది. ఈ ఈవీ కార్ రూ.9.99లక్షల ప్రారంభ ధరతో కంపెనీ విడుదల చేసింది. ఇది ఎక్స్‌షోరం ధరమాత్రమే. జెడ్ఎస్ ఈవీ, కామెట్ ఈవీ తర్వాత మూడో ఎలక్ట్రిక్ కారు విండోసోర్ కావడం విశేషం. కొత్తగా బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్ ప్రోగ్రామ్‌ని సైతం ఎంజీ ప్రారంభించింది. ఇందులో కిలోమీటర్‌కు రూ.3.5 చొప్పున చెల్లించి బ్యాటరీని తీసుకునేందుకు ఛాన్స్ ఉంటుంది. ఇక కారు అడ్వాన్స్‌డ్ బుకింగ్ అక్టోబర్ 3న మొదలై.. 12 నుంచి డెలివరీ చేయనున్నట్లు కంపెనీ పేర్కొంది. ఎంజీలో జేఎస్‌డబ్ల్యూ సంస్థ వాటాలు కొనుగోలు చేసిన అనంతరం విడుదల చేసిన తొలి ఈవీ ఇదే. జెడ్ఎస్ ఈవీ, కామెట్ ఈవీలకు భిన్నంగా మిడ్‌సైజ్ క్రాసోవర్ డిజైన్‌లో కంపెనీ రూపొందించింది. అత్యాధునిక ఫీచర్స్‌తో పాటు ప్రయాణికులకు విశాలమైన స్పేస్‌ని ఆఫర్ చేసినట్లు కంపెనీ చెప్పింది. ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఈవీ కార్లతో పోలిస్తే విండ్‌సోర్ డిజైన్ భిన్నంగా ఉంటుంది. లుక్స్‌లో ఉలుంగ్ క్లౌడ్ ఈవీ తరహాలో రూపొందించగా.. భారత్‌లో అవసరమైన పలు మార్పులు చేసి ప్రత్యేకంగా గుర్తింపును తెచ్చే ప్రయత్నం చేసింది. ఈ కారు చైనా వులింగ్ క్లౌడ్ ఈవీ రీ బ్రాండెడ్ వెర్షన్. ఇది ఎంపిక చేసిన గ్లోబల్ మార్కెట్లలో అందుబాటులో ఉన్నది. ఇక ఎండీ విండ్‌సోర్ ఈవీ 134 బీహెచ్‌పీ, 200 ఎన్ఎం టార్క్‌ని ఉత్పత్తి చేసే ఎలక్ట్రిక్ మోటార్ ఉంటుంది. మోటార్ ప్రిస్మాటిక్ సెల్స్‌తో 38 కేడబ్ల్యూహెచ్ ఎల్ఎఫ్‌పీ బ్యాటరీ పాక్ ద్వారా శక్తి అందుతుంది. ఒక్కసారి ఛార్జ్ చేసే 331 కిలోమీటర్లు దూసుకెళ్తుంది. ఈవీ 4,295 మిల్లీమీటర్ల పొడవు, 1,652 మిల్లీమీటర్ల ఎత్తు, 1,850 మిల్లీమీటర్ల వెడల్పు ఉంటుంది. వీల్‌బేస్ 2,700 మిల్లీమీటర్లు. దాంతో వెనుకవైపు సౌకర్యవంతంగా ఉంటాయి. 18 అంగుళాల డైమండ్ కట్ అలాయ్ వీల్స్, ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఫ్రంట్ ఛార్జింగ్ ఇన్‌లెట్ లైట్స్, వెనుక భాగంలో ఎల్ఈడీ టెయిల్ లైట్ యూనిట్స్‌తో వస్తుంది. దీనికి ఫ్లష్ ఫిట్టింగ్ డోర్ హ్యాండిల్స్ ఉన్నాయి. కారులో ముందుభాగంలోని సీట్లు విమానాల్లో ఫస్ట్‌క్లాస్ సెక్షన్ తరహాలో 135 డిగ్రీల్లో వాల్చుకునే అవకాశం ఉంది. వాహనంలో అన్ని సీట్లలో భారీగా కుషన్‌ని వాడారు. ఇక పనోరమిక్ సన్‌రూఫ్, ఎయిర్ ప్యూరిఫికేషన్ సిస్టమ్, యాంబియంట్ లైటింగ్ ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయి.

8.8 అంగుళాల డ్రైవర్ డిస్‌ప్లే, 15.6 అంగుళాల మెయిన్ ఇన్ఫోటెయింమెంట్ స్క్రీన్ ఈవీకి లగ్జరీ లుక్స్‌ను తెచ్చిపెట్టాయి. ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లేని సపోర్ట్ చేయనున్నాయి. లెవెల్ 2 ఏడీఏఎస్, 360 డిగ్రీస్ కెమెరా, 9 స్పీకర్ సౌండ్ సిస్టమ్, పీఎం 2.5 ఎయిర్ ఫిల్టర్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఈఎస్‌సీ మరెన్నో ఫీచర్లు సైతం ఉన్నాయి. ఈ కారులో 600 లీటర్ల భారీ బూట్ స్పేస్‌ను ఉంటుంది. ఈ కారు టాటా ఈవీ కర్వ్, టాటా నెక్సాన్ ఈవీ మాక్స్, మహీంద్రా ఎక్స్‌యూవీతో పోటీ పడనున్నది.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 399 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల పవనాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపించాయి. దాంతో మార్కెట్లు పొద్దంతా నష్టాల్లోనే కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,928.12 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదైలంది. ఆ తర్వాత మార్కెట్లు ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. ట్రేడింగ్‌లో 81,423.14 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 82,134.95 పాయింట్లను తాకింది. చివరకు 398.13 పాయింట్లు పతనమై.. 81,523.16 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 122.65 పాయింట్లు పతనమై.. 24,918.45 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో 1,619 స్టాక్స్ లాభాల్లో కొనసాగగా.. 2,345 షేర్లు పతనమయ్యాయి. బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పేయింట్స్, బ్రిటానియా, శ్రీరామ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సురెన్స్, దివిస్ ల్యాబ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఇక టాటామోటార్స్, ఓఎన్‌సీజీ, విప్రో, ఎస్‌బీఐ, హిందాల్కో, ఎన్‌టీపీసీ, బీపీసీఎల్, లార్సెన్, అదానీ పోర్ట్స్, కోల్ ఇండియా, ఎంఅండ్ఎం నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీలో ఆయిల్, గ్యాస్ ఇండెక్స్ భారీగా నష్టపోయాయి. ఏకంగా రెండుశాతం తగ్గింది. పీఎస్‌యూ బ్యాంక్, మెటల్ 1.5శాతానికిపైగా పతనమయ్యాయి. ఆటో, రియల్టీ సైతం 1.2శాతం వరకు తగ్గాయి. ఎఫ్ఎంసీజీ 0.3శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. యూఎస్ ద్రవ్యోల్బణం గణాంకాలు విడుదల కాకముందే మార్కెట్లు పతనమయ్యాయి. ఈ కాలంలో బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2.47 లక్షల కోట్లు తగ్గి రూ.461.02 లక్షల కోట్లకు చేరుకుంది. బలహీనమైన ఆర్థిక పరిస్థితులు, హై వాల్యుయేషన్ కారణంగా వచ్చే 12 నెలల్లో భారత వాహన తయారీదారుల షేర్లు 21 శాతం పతనమయ్యే అవకాశం ఉందని యూబీఎస్ అంచనా వేసింది. గ్లోబల్ డిమాండ్ మందగించడంపై పెరుగుతున్న ఆందోళనలపై మంగళవారం ట్రేడింగ్ సెషన్‌లో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ డిసెంబర్ 2021 నుంచి కనిష్ఠ స్థాయికి పడిపోయింది. దాంతో చమురు, గ్యాస్ ఇండెక్స్ 1.9శాతం పతనమైంది.



# ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్..

## వాటిపై 80 శాతం డిస్కౌంట్..!




ఆన్‌లైన్ షాపింగ్ ప్రియులకు ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలోనే ఈ సంవత్సరంలోనే తన అతిపెద్ద సేల్ రాబోతోందని ప్రకటించింది. ఈ మేరకు సేల్ తేదీని కూడా ప్రకటించింది. బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో వస్తున్న డీల్స్‌ని కూడా టీజ్ చేసింది. బ్యాంక్ ఆఫర్లను కూడా వెల్లడించింది. సేల్‌లో స్మార్ట్‌ఫోన్స్, హోమ్ నీడ్స్, ఇతర ఎలక్ట్రానిక్స్‌ను అతి తక్కువ ధరకే కొనుగోలు చేయవచ్చు. వీటి గురించి వివరంగా తెలుసుకుందాం. 'ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ 2024' సేల్ సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభమవుతుంది. అయితే ఫ్లిప్‌కార్ట్ మెంబర్‌షిప్ కలిగి ఉన్న కస్టమర్లు సెప్టెంబర్ 29 నుంచి కొన్ని పెద్ద డీల్స్, ఆఫర్‌లను ఆస్వాదించవచ్చు. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సబ్‌స్క్రిప్షన్ రూ. 499కి అందుబాటులో ఉంటుంది. అప్లికేషన్‌పై షేర్ చేసిన టీజర్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకింగ్ పార్ట్‌నర్‌గా ఉంటుందని ఫ్లిప్‌కార్ట్ ప్రకటించింది. మీరు డిస్కౌంట్‌లు, ఆఫర్‌లు, అదనపు తగ్గింపులు పొందాలంటే హెచ్డీఎఫ్‌సీ క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్‌ను ఉపయోగించాలి. ఇది కాకుండా ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ కార్డుపై 5 శాతం క్యాష్‌బ్యాక్ కూడా ఇస్తుంది. ఇది మాత్రమే కాకుండా వినియోగదారులందరికీ బెస్ట్ ఎక్స్ఛేంజ్, నో-కాస్ట్ ఈఎంఐలను అందజేస్తుందని టీజర్ తెలియజేస్తున్నది. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ 2024లో ఐఫోన్ 15 ధర భారీగా తగ్గే అవకాశం ఉంది. ఈ-కామర్స్ వెబ్‌సైట్ మోటో జీ85 సామ్‌సంగ్ ఫోన్‌లతో పాటు వివో ఫోన్‌లపై బంపర్ డిస్కౌంట్లను అందిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్-2024లో యాపిల్ వాచ్ సిరీస్ 9 ధర కూడా తగ్గే ఛాన్స్ ఉంది. సామ్‌సంగ్ గెలాక్సీ ఫోన్‌లు కూడా ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో చాలా చౌకగా లభించనున్నాయి. సేల్ సమయంలో మీరు స్మార్ట్ టీవీలు, గృహోపకరణాలపై 80 శాతం వరకు డిస్కౌంట్ పొందవచ్చు.

## ఎన్ని ఆరోపణలు వచ్చినా మాధబి బుచ్ స్పందించరే.. : హిండెన్‌బర్గ్ రీసెర్చ్

ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ మాధబి పూరి బుచ్‌పై కొత్తగా వచ్చిన ఆరోపణలపై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సెక్యూరిటీస్ స్పందించింది. ఆరోపణలపై మాత్రం ఆమె స్పందించడం లేదని అమెరికా సంస్థ పేర్కొన్నది. స్టాక్ మార్కెట్‌లో జాబితా చేసిన అనేక కంపెనీలకు సేవలను అందించే కన్సల్టెన్సీ కంపెనీలో సెబీ చైర్‌పర్సన్ 99శాతం వాటా ఉందని కాంగ్రెస్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే యూఎస్‌కు షార్ట్‌సెల్లింగ్ సెల్లింగ్ కంపెనీ స్పందించింది. సెబీ చైర్‌పర్సన్ మాధబి బుచ్ యాజమాన్యంలో 99శాతం ప్రైవేట్ కన్సల్టెన్సీ సంస్థ సెబీలో పూర్తి కాల సభ్యురాలిగా ఉన్న సమయంలో సెబీ నియంత్రణలో ఉన్న అనేక లిస్టెడ్ కంపెనీల నుంచి చెల్లింపులను అంగీకరించిందని తాజా ఆరోపణలు వచ్చినట్లు హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. కాంగ్రెస్ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ.. ఈ కంపెనీల్లో మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్, పిడిలైట్ తదితర కంపెనీలున్నాయని, ప్రస్తుత ఆరోపణలు ఆమె భారతీయ కన్సల్టింగ్ కంపెనీపైనే వచ్చిన విషయం తెలిసిందేనని.. ఇంకా సింగపూర్‌లోని సంస్థ వివరాలు వెలుగులోకి రాలేదని పేర్కొంది. వాస్తవానికి మాధబి పూరి బుచ్ ప్రమోట్ చేసే సంస్థ రూ.3 కోట్ల ఆర్జించిందని కాంగ్రెస్ ఆరోపించిన విషయం తెలిసిందే. మహీంద్రా కంపెనీ నుంచి మాధబి భర్త దావల్ రూ.4.78 కోట్ల మేర ఆదాయం పొందారని.. బోర్డులో పర్మినెంట్ సభ్యురాలిగా ఉన్న సమయంలోనే ఆమె భర్త ఆదాయాన్ని పొందినట్లు కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేడా ఆరోపించారు.

# అభివృద్ధి పనులకు స్థలాలు ఎంపిక చేయాలి

## మంథనిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని టౌన్ సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్)** మంథని పట్టణంలో చేపట్టే అభివృద్ధి పనులకు స్థలాలు ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష మంథని పట్టణంలో ప్రభుత్వ భూములను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. మంథని పోచమ్మ ఆలయ సమీపంలోని పాత డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ భూమి లెవెలింగ్ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంబేద్కర్ కాలనీలోని బర్రెకుంటను పరిశీలించిన కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మల్లెపల్లి సమీపంలోని డిగ్రీ కళాశాల సమీపంలో గల 5 ఎకరాల ప్రభుత్వ స్థలం, చైతన్యపురి కాలనీలోని బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్, వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న దేవాదాయ శాఖ పరిధిలోని ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని పట్టణంలో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం, నూతన పురపాలక భవనం నిర్మాణం, సబ్ స్టేషన్ నిర్మాణం, నూతన రెవెన్యూ డివిజన్ అధికారి తహసిల్దార్ అధికారి కార్యాలయాల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు వీలుగా అనువైన ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మంథని పట్టణంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాల స్కెచ్ లను పూర్తి చేసి, ఏ అభివృద్ధి కార్యక్రమానికి ఎక్కడ వీలుగా ఉంటుందో వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం పేట గ్రామానికి సంబంధించి 708 ఎకరాల సింగరేణి భూసేకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, మంథని ఆర్డీవో హనుమా నాయక్, తహసీల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జునస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకత పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్ ):** కొమరం భీం జిల్లా కాగజ్‌నగర్‌లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కాగజ్నగర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం నిరసన తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకత పోరాట సమితి అధ్యక్షులు డోంగ్రే సునీల్ మాల మహానాడు అధ్యక్షులు పరుస వెంకటేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటో తేదీన ఇచ్చిన వివాదాస్పద తీర్పు గురించి తెలిసినదే నేడు దీనిపై ఢిల్లీలో జరుగుతున్న పోరాటానికి మద్దతుగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకత పోరాట సమితి నిరసనతో పాటు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో అధ్యక్షులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును పునః పరిశీలించి తగు రాజ్యాంగబద్ధమైన న్యాయమైన తీర్పు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సి వర్గీకరణ వ్యతిరేకత పోరాట సమితి అధ్యక్షులు డోంగ్రే సునీల్, దుర్గం ఇస్తారు, రామ్టెంకి అజయ్ కుమార్ మాలమానాడు అధ్యక్షులు పరుస వెంకటేష్ కార్యదర్శి తౌటి తిరుపతి ఉపాధ్యక్షులు మల్లెపల్లి రాజనర్సయ్య, కదారి శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, మామిడి బాలాజీ ,గుండ కుమారస్వామి, దుర్గం సూరజ్, దుర్గం రాకేష్, జాడి శివరాం ,కుడుక శ్రీనివాస్ మరియు మాల ఉప కులాలు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్11( నినాదం):** అడవుల కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరుల స్ఫూర్తితో వన సంపదను రక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. పెద్దపల్లి కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ దిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అడవుల సంరక్షణలో భాగంగా ప్రాణాలు కోల్పోయిన అమరులకు జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అడవుల సంరక్షణకు అధికారులంతా అంకిత భావంతో పని చేయాలన్నారు. అడవులతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉందన్నారు. అనంతరం అటవీశాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. మరో కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు సిలిండర్లు గ్యాస్ స్టవ్‌ల వితరణ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లాఎలిగేడు మండల కేంద్రంలోని జ డ్.పి.హెచ్.ఎస్, ప్రైమరీ స్కూల్ పాఠశాలకు కే శెట్టి వైకుంఠం వజ్రమ్మ జ్ఞాపకార్థం వారి మన వ డురాఘవేంద్రఫర్టిలైజర్స్,భారత్గ్యాస్ భాగస్వా మ్యులుకే శెట్టి రాఘవేంద్ర అపర్ణ ఆ పాఠశాల ప్ర ధానోపాధ్యాయులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లా డుతూ నేను ఇదే పాఠశాలలో చదివి ఈ పాఠశాలలకు ఈ వి ధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొరకు గ్యాస్ సిలిం డర్లు, పొయ్యిలు వితరణ చేయడం చాలా ఆనందంగా ఉంద న్నారు. కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యా యులు దేవేందర్ రావు, ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు జ్ఞానే శ్వర్ ఎలిగేడు మండలం ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు పూర్వ వార్డు సభ్యులు కవ్వంపల్లి నారాయణ,భారత్ గ్యాస్ సిబ్బంది సదానందం,అంజిబాబు,నరేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 11(నినాదం న్యూస్ ):** విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించినారు. ఈ సందర్భంగా పాఠశాల లోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, మూత్రశాలలు, వాటర్ ట్యాంక్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన నిత్యవసర వస్తువులు, తాజా కూరగాయలు వినియోగించాలని, ప్రభుత్వం అందించిన మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి వార్షిక పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. హరిత హారంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. నూతనంగా మంజూరైన పాఠశాల భవనాల నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, వార్డెన్ కిషన్, పి. డి.మధుసూదన్ , ఉపాధ్యాయులు జాదవ్ కిరణ్ కుమార్, ప్రేమ లత, అనిత, లక్ష్మీనారాయణ,,గోపాల్, జాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

## తపస్ జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి




**మంథని టౌన్, సెప్టెంబర్ 11(నినాదం న్యూస్):** సాధారణ బదిలీ అయిన ఉపాధ్యాయుల స్థానంలో విద్యావాలంటీర్లను నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. సునీల్‌రెడ్డి కోరారు. సబ్ స్టూట్ లేని కారణంగా ఆగిపోయిన వారిని వెంటనే రిలీవ్ చేయాలన్నారు.మంథనిలోని వివిధ పాఠశాలల్లో బుధవారం సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే మూడు డీఏ లు మం జూరు చేయాలని, సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధ రించాలన్నారు. ఉపాధ్యాయులకు వివిధరకాల బిల్లులు వెంటనే ఇవ్వాలని, పీఆర్సీ ని వెంటనే అమలుచేసి ప్రభుత్వం తమ అంకి తభావాన్ని నిరూపించుకోవాలని కోరారు.ఉపాధ్యాయ ఉద్యోగు లకు సంబందించిన అన్నిరకాల పెండింగ్ బిల్లులను వెంటనే ప్రభుత్వం క్లియర్ చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల శాఖ అధ్యక్షుడు రవీందర్, జిల్లా కార్యదర్శి బోనాల రవవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బల ఉమాపతి రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రావికంటి పవన్ పాల్గొన్నారు.


# సీఎంను కలిసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్11(నినాదం):** హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై విజయ రమణారావు ముఖ్యమంత్రితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కరీంనగర్ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధాశక్తి పెంపొందించడానికే మ్యూజియం సందర్శన

### ఏపీఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ, సంజీవ్ కుమార్.. మ్యూజియంను సందర్శించిన ఐపీఎస్ పాఠశాల విద్యార్థులు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):** విద్యార్థుల మేధాశక్తి పెంపొందించడానికే మ్యూ జియం సందర్శన అనిఏపీఎస్ అధినేతలు మా టేటి కృష్ణప్రియ, సంజీవ్ కుమార్ స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండల కేంద్రం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సాంఘిక శాస్త్రం ప్రా జెక్ట్‌లో భాగంగా 7వ తరగతి విద్యా ర్థులు పెద్దపల్లిలోని కలెక్టరేట్,మ్యూజి యంలను సంద ర్శించి నవీన శిలాయుగం, ప్రాచీన శిలాయుగపు రాతి పనిముట్లు, శిలాజాలు,పురాతన నాణేలను పరి శీలించారు.ఇండియన్ పబ్లిక్ పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులు పురాతన కాలంలో ఆది మానవులు ఉపయోగించిన రాతి పనిముట్లను, శిలాజాలను,పురాతన నాణేలను విద్యార్థులకు చూపిస్తూ, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఇండియన్ పబ్లిక్ పాఠశాల చై ర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణ ప్రియ మాట్లా డుతూ మ్యూజియంలు ఉండడం వల్లే పురాతన కాలంలో మన పూర్వీకులు వా డిన రాతి పనిముట్లు, పరికరాలు, నాణేలు ప్రస్తు తం మన కళ్ళకు కట్టి నట్టు కనిపిస్తు న్నాయని, మ్యూజియం లే లేక పోతే మన పూర్వీకుల చరి త్రలు కనుమరుగైపో యేవని అన్నా రు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి కొండ లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేయాలి

## ఎమ్మెల్యే కోవా లక్ష్మికి వినతి పత్రం



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 11(నినాదం న్యూస్ ):** కొముురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీకి కొండ లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేయాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి కు,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్బాపుజీ, మన జిల్లాలోని వాంకిడి మండలంలో జన్మించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ఎన్నో ఉద్యమాలు చేసిన మహనీయులని అన్నారు . తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన మంత్రి పదవిని కూడ త్యాగం చేసిన మహనీయుడని తెలిపారు.నిండు చలికాలంలో 90 సం?ల వయస్సులో కూడ ఢిల్లి లోని జంతర్ మంతర్ వద్ద నిరహార దీక్షచేసిన గొప్ప మహనీయులు. బాపుజీ గారు మన జిల్లాలో ఉండి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం మనకు గర్వకారణమని అన్నారు . మనము కూడ జిల్లాల్లో ఉన్నటువంటి మెడికల్ కళాశాలకు బాపుజీ గారి పేరుని నామకరణం చేయుటకు కృషి చేయవలసిన అవసరం ఉందని, కాబట్టి మీరు ముఖ్య మంత్రిగారి మరియు సంబందిత శాఖమంత్రి అధికారుల దృష్టికి తీసుకువెల్లి మెడికల్ కళాశాలకు లక్ష్మణ్బాపుజీ గారి పేరు నామకరణం చేయించి ఈ నెల 27న కొండ లక్ష్మణ్ బాపుజీ గారి జయంతికి కొండ లక్ష్మణ్బాపుజీ గారి అభిమానులకు కానుకగా ఇవ్వగలరని బి.సి యువజన సంఘంగా మనవి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు పిప్రే సాయి నాగశే బాలాజీ,వడై బాపూజీ తదితరులు ఉన్నారు.

# అంజనీపుత్ర సేవలు అందరికి ఆదర్శనీయం

## మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య



**బెల్లంపల్లి సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):** అంజనీపుత్ర సంస్థ సేవలు అందరికి ఆదర్శనీయం అని మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య అన్నారు.బుధవారం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన గణనాథుడికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు.మందుగా సంస్థ ప్రతినిదులు ఆయనకు ఘన స్వాగతం పలికి ఆయనను సత్కరించారు.అనంతరం మున్సిపల్ చైర్మెన్,అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ లు మాట్లాడుతు అంజనీపుత్ర యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రతీ మనిషికి ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు,సేవా దృకృథం అలవడుతుందని,తద్వారా ప్రజలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరు క్రమశిక్షణ తో,భక్తిశ్రద్ధలతో జరుపుకుంటు లోక క్షేమం కోసం పూజలు,అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఎస్ కిషన్,సదానందం తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ గణనాధునికి 183 రకాల మహా నైవేద్యాలు

## ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):** శివాలయ గణనాధునికి 183 రకాల మహా నైవే ద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిం చామని ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయ ణ అన్నారు.గణపతి నవ రాత్రి ఉత్సవాలను పు రస్కరించుకొని బుధవారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని పురాతన శివాలయంలో 183 రకాల మహా నైవేద్యాలతో గణనాథుడికి ఆల య చైర్మన్ అల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యం లో వల్లకొండ మహేష్,రమేష్ వేద పండితుల ని ర్వహణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత ఆధ్యాత్మిక వాతావరణంలో ముందుకు సాగాలి...

## సిఐ దేవయ్య..



**బెల్లంపల్లి సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్):** నేటి యువత ఆధ్యాత్మిక వాతావరణంలో ముందుకు సాగుతు,అందరికీ ఆదర్శవంతంగా నడుచుకోవాలని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 31 వ వార్డులో గణపతి నవరాత్రులను పురస్కరించుకొని వరసిద్ధి వినాయక మండపం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయకుడికి సిఐ ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా సిఐ ని స్థానిక మండపం నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతు యువత తమ దైనదిన జీవితంలో ఆధ్యాత్మిక వాతావరణంలో ముందుకు సాగుతుండాలని తద్వారా దేశ భవిష్యత్తు అభివృద్ధి చెందుతుందని అన్నారు.నేటి యువతపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని,అందుకే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటు అలాంటి వారి పట్ల నిఘానేత్రంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు మెరుగు రామకృష్ణ యాదవ్,తోట మధు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తా: ఎమ్మెల్యే లక్ష్మి



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 11(నినాదం న్యూస్ ):** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బుధవారంరోజున తన క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన వారు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసిఫాబాద్ మండలానికి చెందిన 129 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తాహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, మాజీ సర్పంచులు భీమేష్ ,బాబురావు, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు రవీందర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యటన



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 11( నినాదం న్యూస్ )**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్ మంచిర్యాలలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి టీకా కేంద్రాలను ఎలా నిర్వహిస్తున్నారన్నది పరిశీలించి తగు సూచనలు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది వైద్యాధికారితో సర్వే కార్యక్రమంలో పాల్గొంటున్న నర్సింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించిన అనంతరం పలు ఆదేశాలు జారీ చేశారు .జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని అలాగే ఉపకేంద్రములు సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండాలని. మంచిర్యాల పట్టణంలో నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యార్థులు వైద్య సిబ్బందితో చేస్తున్న సర్వే రిపోర్టులో వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తిరిగి ఇంట్లో వారితో మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలని జ్వరం లాంటి లక్షణాలున్నవారికి ఆర్డీకిట్లతో పరీక్షలు చేయాలని సరైన మందులను అందజేయాలని మూడు రోజుల కన్నా ఎక్కువ జ్వరంతో బాధపడుతున్న వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని ఇంటికి వెళ్లినప్పుడు ఇంటి పరిసరాల చుట్టూ ఇంట్లో నీరు నిలువ లేకుండా చేసుకోవాలని పరిశుభ్రత పాటించాలని నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని ప్రతి ఇంట్లో బయట కూలర్లలో నీరు నిలువ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలుపుతూ లేదా నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ వేయడం వల్ల దోమల ఆర్వాలను నివారించవచ్చని, అందుచేత ఇంటింటికి తిరిగి వైద్య సిబ్బంది ప్రజలకు తగు సూచనలను తెలియజేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా చిన్నపిల్లల్లో చాలామందికి వైరల్ జ్వరాలు రావడం జరుగుతుంది కావున పిల్లలను తగు జాగ్రత్తలను తీసుకోవాలని అవగాహన చేపట్టాలని కోరడమైనది పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులను నిలువ ఉంచుకోవాలని వ్యాక్సిన్ 100% పిల్లలకు ఇవ్వాలని గర్భవతులను నమోదులో 100% పూర్తి చేయాలని ఆదేశించినారు అదే విధంగా జనాభా ఎక్కువ ఉన్నందున కొత్తగా మంజూరు కాబోతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నస్పూర్ కు, రాజీవ్ నగర్ పాత మంచిర్యాల వైద్యులు సిబ్బంది చర్చించి సమానంగా జనాభాను డిస్ట్రిబ్యూషన్ చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా డెంగ్యూ జ్వరాలు అవకాశమున్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ ప్రతాప్ పర్యవేక్షకులు ఆరోగ్య కార్యకర్తలు సర్వే కార్యక్రమంలో పాల్గొంటున్న స్టాఫ్ నర్సులు వెంకట్ సాయి బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

